VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
:91(40) 27628184, 27674037
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com
AAERI
QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 5 సంచిక: 25, పేజీలు - 08

ఆదివారం, జూన్ 29, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## డీఎన్ఏ పరీక్షలు పూర్తి

**- విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 260గా నిర్ధారణ**



**అహ్మదాబాద్ (ప్రశ్న న్యూస్)** అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారి గుర్తింపు ప్రక్రియ ముగిసింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 260 అని అధికారులు అధికారికంగా ధృవీకరించారు. గుర్తు పట్టడానికి వీలులేని విధంగా ఛిద్రమైన మృతదేహాలను గుర్తించేందుకు చేపట్టిన

2లో..

## బుద్ధి మార్చుకోని పాకిస్థాన్

**- ఉగ్ర క్యాంపులకు భారీగా నిధుల సాయం**



**ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారీ నష్టాన్ని చవిచూసినప్పటికీ, పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే తన పాత పంథానే కొనసాగిస్తోంది. ఇటీవల భారత సైన్యం

2లో..

## నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు

**- వివాదాస్పద వ్యాఖ్యలపై కొండా మురళి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండా మురళి తన వివాదాస్పద వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల కొందరు పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధిష్ఠానానికి

2లో..

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

- జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చి 'దగా క్యాలెండర్' అమలు చేస్తున్నారని విమర్శ
- నిరుద్యోగుల 'ఛలో సచివాలయం'కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టీకరణ
- తమ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేసిన హరీశ్ రావు
- అసెంబ్లీలోనూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కానీ కోదండరాం, ఆకునూరి మురళి, ప్రియాంక గాంధీలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని మాజీ మంత్రి,

2లో..

# అటు కొడుకు.. ఇటు కుమార్తె..

# మధ్యలో కేసీఆర్

**- కారు స్టీరింగ్ ఎవరి చేతిలో.?**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ లో ఏదో బయటకు కనపడని రాజకీయం నడుస్తుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల మధ్య అంతర్గత వార్ నడుస్తున్నట్లే కనిపిస్తుంది. అన్న నాయకత్వాన్ని కవిత అంగీకరించినట్లు కనిపించడం లేదు. అందుకోసమే తెలంగాణ జాగృతి సంస్థను తిరిగి యాక్టివ్ చేశారు. అన్నివిభాగాలను నియమించారు. తానే జాగృతి చీఫ్ అని ప్రకటించుకున్న కవిత తనంతట తానే కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటున్నారు. కేసీఆర్ కు లేఖ బహిర్గతమయినప్పుడు, కేటీఆర్ పై ఆఫ్ ది రికార్డులో కవిత కేటీఆర్ పైవిమర్శలు చేసినప్పుడు ఆయన హైదరాబాద్ లో లేరు. విదేశాల్లో ఉన్నారు. విదేశాల నుంచి వచ్చిన కేటీఆర్ కవిత వ్యాఖ్యలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాని దూరం మాత్రం పెరిగినట్లు కనిపిస్తుంది.

**- ఒకరికొకరు ఎదురుపడకుండా..**

ఈ నెల 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుటకు విచారణకు వస్తున్న సందర్భంలో కవిత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లారు. అక్కడ కవిత ఉందనేమో తెలియదు కానీ కేటీఆర్ మాత్రం నాడు ఫామ్ హౌస్ కు వెళ్లలేదు. కేసీఆర్ వెంట కమిషన్ ఎదుటకు కూడా కేటీఆర్ వెళ్లలేదు. మరొకవైపు కేటీఆర్ ను ఫార్ములా ఈరేసు కేసులో ఈనెల 16వ తేదీన ఏసీబీ అధికారులు విచారణకు పిలిచినప్పుడు అందరు నేతలు కేటీఆర్ వద్దకు వచ్చారు. అయితే ఆరోజు కవిత జగిత్యాల పర్యటనకు వెళ్లడం కూడా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతుందన్న విషయం కనపడుతుంది. ఎందుకంటే కేటీఆర్ తనను అరెస్ట్ చేయవచ్చని నాడు చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలందరూ వచ్చినా కవిత మాత్రం రాకపోవడం పార్టీలోచర్చనీయాంశమైంది.

**- సొంత కార్యక్రమాలతో కవిత..**

దీనికి తోడు కల్వకుంట్ల కవిత గత కొన్ని రోజుల నుంచి తెలంగాణ భవన్ కు దూరంగానే ఉంటున్నారు. పైగా కేసీఆర్ నుకమిషన్ విచారణకు పిలిచిందని ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తే బీఆర్ఎస్ నేతలు ఎవరూ అక్కడకు హాజరు కాలేదు. ఇప్పుడు కవిత ఏకంగా తనంతట తాను సొంతంగా కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటూ పిలుపునిస్తుండటం చర్చనీయాంశమైంది. బీసీల రిజర్వేషన్లపై పోరాటానికి కవిత సిద్ధమయ్యారు. జులై 17వ తేదీన రైల్ రోకోకు పిలుపు నిచ్చారు. అంతే కాదు అవసరమైతే ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని కూడా తెలిపారు. ఇలా మరొక వైపు కేసీఆర్ రైతులకు అనుకూలంగా కొన్ని ఆందోళన కార్యక్రమాలు చేయాలని కార్యక్రమాలకు పిలుపు నిచ్చారు. ఇందుకోసం కేటీఆర్

2లో..

## చాలా దూరంలో ఉన్నా మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు

**- వ్యోమగామి శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత ఆస్ట్రోనాట్ శుభాన్షు శుక్లాతో మాట్లాడారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన మొదటి భారతీయుడు శుభాన్షు శుక్లాతో శనివారం నాడు ప్రధాని మోదీ ఇంటరాక్ట్ అయ్యారు. ఐఎస్ఎస్ లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించినందుకు

2లో..

## వంశీ బెయిల్‌పై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం

**- వదిలి పెట్టకూడదని ప్రయత్నం**

2లో..



## ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి

- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- భారమైనా అమలు చేస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా
- అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మహిళలకు కల్పించే ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు నడపాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆర్థికంగా భారమైనా ఆగస్టు 15 నుంచే ఈ పథకం అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ఆర్టీసీలో ఈవీ ఏసీ బస్సులే ప్రవేశ పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సీఎం చంద్రబాబు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.

**- ప్రతీ బస్సుకు జీపీఎస్**

రాష్ట్రంలో బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు కొత్త బస్సులు కొనడం, అవసరమైతే అద్దెకు తీసుకోవడం కానీ చేయాలని సీఎం సూచించారు.

2లో..

## ఆయన మార్గం ప్రజా ప్రభుత్వానికి మార్గదర్శకం

**- పీవీ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రధాని ఇందిరాగాంధీ తీసుకువచ్చిన భూ సంస్కరణలను ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అమలు చేసిన సంఘసంస్కర్త పివి నరసింహారావు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నెక్లెస్ రోడ్ లోని పీవీ ఘాట్ వద్ద శనివారం ఆయన నివాళులు అర్పించిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని, భారతరత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ మన రాష్ట్రంలో జన్మించడం అందరికీ గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానిగా ఆయన తీసుకువచ్చిన అనేక సంస్కరణలు సమాజానికి

2లో..

## హైదరాబాద్ అభివృద్ధి ఆగదు

- పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- చెరువుపక్కన భూమి అప్పగించి నాగార్జున హీరో అయ్యాడని వ్యాఖ్య
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్న ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను ప్రభుత్వం తొలగించింది, హీరో నాగార్జున స్వయంగా ఎన్ కన్వెన్షన్ కు చెందిన రెండెకరాలు అప్పగించి నగరాభివృద్ధి కి సహకరించారని రియల్ హీరో అయ్యారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొండాపూర్ - ఓఆర్ఆర్ ఫ్లైఓవర్ ను ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత ప్రసంగించారు. హైదరాబాద్ కు వలస వచ్చిన వారిపై దౌర్జన్యాలు జరిగితే పీజేఆర్ అండగా నిలిచారుని సీఎల్పీ నేత గా పీజేఆర్ పోరాటం అందరికీ తెలుసన్నారు. పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్ లా ఉండేదన్నారు. పీజేఆర్ పోరాటం వల్లనే నగరానికి కృష్ణా జలాలు వచ్చాయని నగర ప్రజలు మంచి నీటి అవసరాలు తీరాయంటే అది పీజేఆర్ చలువనే అన్నారు. హైటెక్ సిటీ మహారాష్ట్ర కు తరలి పోకుండా పీజేఆర్ పోరాటం చేశారన్నారు. తెలంగాణ లో

2లో..

## ఆన్ లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** "గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం

3లో..

## తెలంగాణలో పసుపుబోర్డు రాజకీయాలు ఇంకెన్నాళ్లు

**- మగపిల్లలే వారసులన్నజగ్గారెడ్డిపై కవిత ఆగ్రహం**

**- మహిళల్ని అవమానిస్తున్నారని విమర్శలు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బిజెపి పసుపుబోర్డు రాజకీయాలు చేస్తోందంటూ విమర్శించారు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. నిజామాబాద్ పసుపు బోర్డును ఇదివరకే రెండుసార్లు ప్రారంభించారని, ఇప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని కవిత ఆరోపిస్తున్నారు. కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, యాకుత్ పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, పసుపు బోర్డుకు పదే పదే ప్రారంభోత్సవాలు చేయడం

2లో..

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక
- విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.

2లో..

# డీఎన్ఏ పరీక్షలు పూర్తి

డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాయని, చివరి మృతదేహాన్ని కూడా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని అధికారులు తెలిపారు. ఈ విషయంపై అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ జోషి మాట్లాడుతూ, “విమాన ప్రమాదానికి సంబంధించి చివరి మృతదేహం డీఎన్ఏ నమూనా కూడా సరిపోయింది. ఆ మృతదేహాన్ని వారి కుటుంబానికి అప్పగించాం. దీంతో మృతులందరినీ వారి కుటుంబాలకు చేర్చినట్లయింది” అని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ముగ్గురు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన వివరించారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక వైద్య కళాశాల హాస్టల్ భవనంపై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో ఒకరు మినహా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద స్థలంలో ఉన్న మరికొందరు కూడా మృతి చెందారు. తొలుత మృతుల సంఖ్య 270 వరకు ఉండవచ్చని అంచనా వేసినప్పటికీ, పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం ఆ సంఖ్య 260 అని అధికారులు వెల్లడించారు. మొత్తం 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒక కెనడియన్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జూన్ 23 నాటికే 259 మృతదేహాలను గుర్తించగా, ఒక మృతదేహం గుర్తింపు మాత్రం డీఎన్ఏ పరీక్షల కారణంగా పెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో మొత్తం లెక్క తేలింది.

# బుద్ధి మార్చుకోని పాకిస్థాన్

ధ్వంసం చేసిన ఉగ్రవాద స్థావరాలను పాక్ తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు పాక్ ప్రభుత్వం, దాని గూఢచార సంస్థ ఐఎస్ఐ ఉగ్ర సంస్థలకు అండగా నిలుస్తున్నాయని స్పష్టం చేశాయి. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నిర్మించేందుకు ఆ దేశ ప్రభుత్వం, ఐఎస్ఐ భారీగా నిధులు సమకూరుస్తున్నాయి. భవిష్యత్తులో వైమానిక దాడుల నుంచి సులభంగా తప్పించుకునేందుకు వీలుగా నియంత్రణ రేఖ సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతాలను దీనికోసం ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లుని, పుట్వాల్, తైపు పోస్ట్, జమిలా పోస్ట్, ఉమ్రాన్వాలి, చాప్రార్, ఫార్వర్డ్ కహుటా, చోటా చక్, జంగ్లోరా వంటి ప్రాంతాల్లో కొత్త శిబిరాల నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని నిఘా వర్గాలు గుర్తించాయి. కేవలం శిబిరాలను పునరుద్ధరించడమే కాకుండా, భవిష్యత్తులో దాడుల నుంచి తప్పించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త శిబిరాల్లో థర్మల్ ఇమేజర్లు, ఫోలేజ్-పెనెట్రేటింగ్ రాడార్, ఉపగ్రహ నిఘాను ఏమార్చే అధునాతన సాంకేతిక పరికరాలను అమర్చుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగానే భారత్ ఇటీవల ‘ఆపరేషన్ సిందూర్’ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఈ దాడుల్లో జైషే మహమ్మద్, లష్కరే తొయిబాకు చెందిన పలు స్థావరాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి.

# నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు

ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు జారీ చేసింది. దీంతో కొండా మురళి శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో తన మద్దతుదారులు, కార్యకర్తలతో తరలివచ్చారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు హాజరై తన వాదనను వినిపించారు. తన వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశాలను వివరిస్తూ ఆరు పేజీల రాతపూర్వక లేఖను కమిటీకి సమర్పించారు.

**నా మాటలను సీరియస్‌గా తీసుకోవద్దు: కొండా మురళి** విచారణ అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడుతూ, “నా వ్యాఖ్యలపై మల్లు రవి గారికి పూర్తిగా వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కొందరు నేతలపై నేను చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో ప్రజలందరికీ తెలుసు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పట్టించుకోవాలనే ఉద్దేశంతోనే అలా మాట్లాడాను” అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే తన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. “గత 40 ఏళ్లుగా బీసీల సంక్షేమం కోసం పోరాడుతున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనే తపన మా అందరిలో ఉంది” అని కొండా మురళి పేర్కొన్నారు. ఈ విషయంపై క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. “మేము పంపిన నోటీసుకు స్పందించి కొండా మురళి విచారణకు వచ్చారు. ఆయన తన వాదనను మాకు వినిపించారు. రాతపూర్వకంగా కూడా సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు” అని మల్లు రవి తెలిపారు. కొండా మురళి ఇచ్చిన వివరణను పరిశీలించిన తర్వాత పార్టీ అధిష్ఠానం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తోందని, హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌కు బదులుగా ‘దగా క్యాలెండర్’ను అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువత తలపెట్టిన ‘ఛలో సచివాలయం’ కార్యక్రమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. “ఎన్నికల ముందు ఎన్నో ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎంతో నమ్మింది. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దంటూ యువతే ధర్నాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణం” అని ఆయన మండిపడ్డారు. తమ బీఆర్ఎస్ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. “ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేంత వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం వెంటపడి ఆ హామీని నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం” అని ఆయన తేల్చిచెప్పారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ జాప్యాన్ని కూడా హరీశ్ రావు తప్పుబట్టారు. “ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తే ఎలాంటి కమిషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని నిలిపివేశారా?” అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, వారి హక్కుల సాధనలో ముందుంటుందని భరోసా ఇచ్చారు.

# అటు కొడుకు.. ఇటు కుమార్తె.. మధ్యలో కేసీఆర్

పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు.

**- కేటీఆర్ కార్యక్రమాలు మరొకవైపు...**

ఇలా అన్న కేటీఆర్ ఒక వైపు వేరేలా కార్యక్రమాలను పొందించుకుంటుంటే మరొకవైపు సోదరి కవిత మరొక అంశాన్ని తీసుకుని జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇద్దరివీ వేర్వేరు దారులన్నది స్పష్టంగా తెలుస్తోంది. తాను కేసీఆర్ నాయకత్వాన్ని తప్పించి మరొకరి నాయకత్వాన్ని అంగీకరించబోనని కవిత తేల్చి చెబుతుండగా, కేటీఆర్ మాత్రం కవిత కార్యక్రమాలకు ఎవరూ వెళ్లవద్దంటూ బీఆర్ఎస్ నేతలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకోవాల్సిన కేసీఆర్ మాత్రం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఇలా అన్నా చెల్లెళ్లు కారు స్టీరింగ్ ను చెరొక చేతుల్లోకి తీసుకోవడంతో అది ఎటువైపు పయనిస్తుందన్నది క్యాడర్ లో మాత్రం అయోమయం నెలకొంది. మొత్తం మీద బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుంది. అది కేసీఆర్ కు తెలిసి జరుగుతుందా.? తెలియక జరుగుతుందా.? అన్నది మాత్రం భవిష్యత్ లో తేలనుంది.

# చాలా దూరంలో ఉన్నా మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు

యాక్సియం 4 గ్రూప్ కెప్టెన్ అయిన శుభాన్షు శుక్లాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు ప్రధాని మోదీ. “మీరు భారతదేశానికి చాలా దూరంలో ఉండొచ్చు, కానీ ప్రజల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు” అని శుభాన్షు శుక్లాతో మోదీ అన్నారు. ఈ అంతరిక్ష యాత్ర ఒక కొత్త శకానికి నాందిగా పేర్కొన్న ప్రధాని మోదీ ఇలా అన్నారు: “ఈ సమయంలో, మన ఇద్దరం మాత్రమే మాట్లాడుకుంటున్నాం. కానీ 140 కోట్ల మంది భారతీయుల భావాలు నాతో ఉన్నాయి. నా స్వరంలో భారతీయులందరి ఉత్సాహం, ఆలోచనలు కలగలిసి ఉన్నాయి. అంతరిక్షంలో భారత జాతీయ పతకాన్ని ఎగురవేసినందుకు మీకు హృదయపూర్వక అభినందనలు. మీ మిషన్ గ్రాండ్ సక్సెస్ కావాలని ఆకాంక్షిస్తూ శుభాన్షు శుక్లాకు శుభాకాంక్షలు’ తెలిపారు. శుభాన్షు శుక్లా ఆరోగ్యం, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు ప్రధాని మోదీ. అందుకు తాను బాగానే ఉన్నానని, సురక్షితంగా ఉన్నానని గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సమాధానం ఇచ్చారు. ఇంటర్నేషన్ స్పేస్ స్టేషన్ నుంచి తన అనుభవాలను పంచుకున్నారు. “నాకు శుభాకాంక్షలు తెలిపినందుకు ప్రధాని మోదీకి, 140 కోట్ల మంది భారతీయులకు ధన్యవాదాలు. ఐఎస్ఎస్‌లో చాలా బాగుంది. ఇదో కొత్త అనుభూతి. నేను చాలా సంతోషంగా, సురక్షితంగా ఉన్నాను. భూమి నుంచి ఐఎస్ఎస్ వరకు నా ప్రయాణం కేవలం నా ఒక్కడిదే కాదు, దేశం చేసిన జర్నీ” అని శుభాన్షు శుక్లా ప్రధాని మోదీతో అన్నారు.

**- భారతదేశం చాలా అందంగా, గొప్పగా కనిపిస్తుంది**

భారతదేశం పటంలో కనిపించే దానికంటే “చాలా గొప్పగా” కనిపిస్తుందని, చాలా పెద్దగా ఉందని భారత వ్యోగమగామి శుభాన్షు శుక్లా తన అంతరిక్ష అనుభవాన్ని పంచుకున్నారు. ఇక్కడి నుంచి మొదటగా భూమిని చూశాను. భూమిని చూసిన తరువాత, మొదటి ఆలోచన ఏమిటంటే భూమి పూర్తిగా ఒకటిగా కనిపిస్తుంది. బయటి నుండి ఎలాంటి సరిహద్దులు కనిపించవు. ఐఎస్ఎస్ నుంచి మొదటిసారిగా భారతదేశాన్ని చూసినప్పుడు, చాలా గొప్పగా, చాలా పెద్దగా కనిపిస్తుంది. నార్మల్ మ్యాప్ మీద చూసే దానికంటే చాలా పెద్దగా అనిపించింది’ అని శుక్లా తెలిపారు. “మనం భూమిని అంతరిక్షం నుంచి చూసినప్పుడు, సరిహద్దులు లేనట్లు, దేశాలు లేనట్లు అనిపిస్తుంది. భూమి మన అందరికీ ఇల్లు లాంటిది. అందులోనే మనమందరం ఉన్నాము” అని అన్నారు. “నేను చిన్నతనంలో వ్యోమగామిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు. అయితే, మీ నాయకత్వంలో, దేశం తన కలలను నెరవేర్చుకునే అవకాశం వచ్చింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉంది” అని శుక్లా అన్నారు. యాక్సియం 4 స్పేస్ మిషన్‌లో భాగంగా బుధవారం నాడు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఐఎస్ఎస్ కి వెళ్లి చరిత్ర సృష్టించారు. రాకేష్ శర్మ రష్యన్ వ్యోమనౌకలో ప్రయాణించిన 41 సంవత్సరాల తర్వాత మరో భారత వ్యోమగామి అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే తొలిసారి.

**- శుక్లా గజర్ కా హల్వా, ఆమ్రస్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు**

అంతరిక్షంలోకి తీసుకెళ్లిన ‘గజర్ కా హల్వా’ను తోటి వ్యోమగాములతో పంచుకున్నారా అని ప్రధాని మోదీ అడిగారు. దీనికి వ్యోమగామి శుభాన్షు శుక్లా సమాధానమిస్తూ: “అవును. నేను గజర్ కా హల్వా, మూంగ్ దాల్ హల్వా, ఆమ్రస్ వంటి కొన్ని సాంప్రదాయ భారత ఆహార పదార్థాలను నా వెంట తెచ్చాను. ఇతర దేశాల నుండి వచ్చిన తోటి వ్యోమగాములకు మన వంటల గొప్పతనాన్ని రుచి చూడాలని కోరాను” అన్నారు. శుక్లాతో జరిగిన సంభాషణలో, అంతరిక్షంలోని పరిస్థితుల గురించి మరియు ఆయన ఎలా అలవాటు పడుతున్నారనే దాని గురించి కూడా ప్రధాని మోదీ అడిగారు. దీనికి ఆయన సమాధానమిస్తూ: “ఇక్కడ ప్రతిదీ భిన్నంగా ఉంది. మేము ఒక సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్నాము మరియు నేను వివిధ వ్యవస్థల గురించి తెలుసుకున్నాను కానీ ఇక్కడకు వచ్చిన తర్వాత, ప్రతిదీ మారిపోయింది ఇక్కడ, చిన్న విషయాలు కూడా భిన్నంగా ఉంటాయి ఎందుకంటే అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేదు, ఇక్కడ నిద్రపోవడం ఒక పెద్ద సవాలు ఈ వాతావరణానికి అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది.” భూమి నుండి 28 గంటల ప్రయాణం తర్వాత, స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేష్ షటిల్ ‘గ్రేస్’ జూన్ 27న ఉదయం 6:21 గంటలకి ఐఎస్ఎస్ హార్మనీ మాడ్యూల్‌తో అనుసంధానం (డాకింగ్) అయింది. సిబ్బంది అధికారికంగా ఉదయం 8:23 కి ఐఎస్ఎస్ లోకి ప్రవేశించారు. నాసాకు చెందిన ఎక్స్‌పెడిషన్ 73 సిబ్బంది స్వాగతం పలికారు. శుక్లా అధికారికంగా స్పేస్ స్టేషన్ పిన్‌ను పొందారు, ఐఎస్ఎస్ కి ప్రయాణించిన 634వ వ్యోమగామిగా గుర్తింపు పొందారు. ఏఎక్స్-4 టీం ఐఎస్ఎస్ లో సుమారు 14 రోజులు గడుపుతుంది. ఎక్స్‌పెడిషన్ 73 సిబ్బందితో కలిసి వివిధ పరిశోధనా ప్రాజెక్టులపై పని చేస్తుంది.

# వంశీ బెయిల్‌పై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ నేత వల్లభనేని వంశీకి మట్టి అక్రమ తవ్వకాలకేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్ట్‌కు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్ట్‌లో ఉన్న అడ్వకేట్ ఆన్ రికార్డ్స్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2019 నుంచి 2024 వరకు గన్నవరం నియోజకవర్గంలో జరిగిన మట్టి అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ దర్యాప్తు చేసింది. ప్రభుత్వానికి రూ.195 కోట్లు నష్టం జరిగిందని విజిలెన్స్ అధికారులు నిర్ధారదించారు. నివేదిక మేరకు ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏసీబీ నమోదు చేసిన ఈ కేసులో పీటీ వారెంట్ అమలు చేస్తున్నారని హైకోర్ట్‌ను వంశీ ఆశ్రయించారు. వేకేషన్ కోర్ట్‌లో వంశీకి హైకోర్ట్ బెయిల్ ఇచ్చింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఇంతటి భారీ నష్టం కలిగిన కేసులో హైకోర్ట్ బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అడ్వకేట్ ఆన్ రికార్డ్స్‌కు ఆదేశాలు ఇస్తూ హోమ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో జారీ చేశారు. హైకోర్ట్ వంశీకి ఇచ్చిన బెయిల్‌ని రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్ట్‌లో సోమవారం స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయనుంది.

**- ఇవీ ఆరోపణలు**

వెదురుపావులూరు, కొండపావులూరులో 300 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న కొండ ప్రాంతాన్ని భారీ పేలుళ్లతో పిండి చేసినట్లుగా అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. సూరంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 526లోని 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తోకతిప్పను కూడాతవ్వేశారని గ్రామస్తులు అనేక సార్లు ఫిర్యాదులు చేశారు. మల్లవల్లిలోని సర్వే నెంబర్ 11లో 175 ఎకరాల్లో గ్రానైట్ ను పోర్టు పనుల పేరుతో తవ్వకున్నారు. గన్నవరం మండలం పరిధిలోనే ముస్తాబాద, చనుపల్లివారిగూడెం కొండలను కూడా అనధికారికంగా మైనింగ్ చేశారని అధికారులు గుర్తించారు. అన్నీ వంశీ వెనుకుండి చేయించారని భావిస్తున్నారు. మట్టి తవ్వకంపైనా ఆరోపణలు ఉన్నాయి. నాలుగు మండలాల పరిధిలో 80 శాతానికి పైగా చెరువులను ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా తవ్వారన్న ఆరోపణలు ఉన్నాయి.

**- ఫిబ్రవరి 13 నుంచి జైల్లోనే వంశీ**

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఫిర్యాదు దారుడు అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి కేసును ఉపసంహరించుకునేలా చేశారన్న కేసులో అరెస్టు చేశారు. ఆ తర్వాత పాత కేసులన్నీ వరుసగా ఆయనపై బయటకు వచ్చాయి. పీటీ వారెంట్లు జారీ చేసి అరెస్టు చేశారు. ఆయనపై నమోదైన కేసుల్లో నకిలీ పట్టాలపై కేసులో మాత్రమే జైల్లో ఉన్నారు.

అన్ని కేసుల్లో బెయిల్ వచ్చింది. పీటీ వారెంట్ అమలు చేయక ముందే మట్టి తవ్వకాల కేసులో హైకోర్టులో బెయిల్ వచ్చింది. అందుకే ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీటీ వారెంట్ అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే. మరికొంత కాలం జైల్లో ఉండి ఆ కేసులోనూ ఆయన బెయిల్ తెచ్చుకోవాల్సి ఉంటుంది.

# తెలంగాణలో పసుపుబోర్డు రాజకీయాలు ఇంకెన్నాళ్లు

మాని, ఎన్ డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ లోనే పసుపునకు క్వింటాల్ కు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించి వెళ్లాలన్నారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించలేదు కాబట్టే మొన్నటి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు.

**- జాగ్గారెడ్డి మహిళలను అవమానిస్తున్నారు..**

కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు, మహిళలు, అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే మహిళలను తక్కువ చేసి కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ, సోనియా గాంధీలే నిలబెట్టిన విషయం ఆ పార్టీ నాయకులు మరిపోతున్నారని ఆరోపించారు కవిత. మహిళల గురించి జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలే కాంగ్రెస్ పార్టీ విధానమా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మహిళలను తక్కువ చేసి మాట్లాడుతున్న జగ్గారెడ్డిని ఆయన భార్య, కూతురే సరి దిద్దాలన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్ లో ఉందని, ఆ బిల్లును పాస్ చేస్తారా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడటం మినహా ప్రజల కోసం చేసిందేమి లేదన్నారు. జై తెలంగాణ అనలేని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతితో సీపీఐ సాంస్కృతిక విభాగం యువ కళావాహిని కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కేరళకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సందోష్ కుమార్ తెలిపారు. బంజారాహిల్స్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెతో సందోష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో యువ కళావాహిని జాగృతి కలిసి పని చేస్తాయన్నారు.

**- వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి..**

గ్రామ రెవెన్యూ సేవకుల (వీఆర్ఏ) వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ,

రాష్ట్రంలో 20,555 మంది వీఆర్ఏలు ఉండగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 16,758 మందికి వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించారని తెలిపారు.

ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుండగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 61 ఏళ్ల వయసు పైబడిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అమోదం తెలిపే వరకూ తెలంగాణ జాగృతి పోరాటం కొనసాగుతుందన్నారు కవిత.

# ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి

ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అలానే ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని అధికారులకు నిర్దేశించారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని, ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్నీ పరిశీలించాలని సీఎం సూచించారు. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్ ఇలా బస్సుల కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించాలన్నారు. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయాలన్నారు.

**- 2,536 బస్సులు, రూ.996 కోట్లు వ్యయం**

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారని వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఆ సంఖ్య 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు సీఎంకి వివరించారు. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉందని పథకం అమలు తర్వాత 13.39 కోట్లకు పెరగొచ్చునని అంచనా వేశారు. మొత్తంగా ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుందని అధికారులు తెలిపారు.

**- ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానం**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయన్నారు. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా సీఎం చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోందన్నారు.

# ఆయన మార్గం ప్రజా ప్రభుత్వానికి మార్గదర్శకం

గొప్ప మేలు చేశాయి అన్నారు. అందరికీ ఒకే రకమైన విద్యాబోధన ఉండాలని ఈ దేశ మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రజాస్వామ్య భావనకు పునాదులు వేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశం ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో ఉందని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఆయన ఈ దేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను గాడిలో పెట్టారని తెలిపారు.

**- భారత్‌ను బలమైన దేశంగా నిలిపారు**

తాకట్టులో ఉన్న దేశ బంగారాన్ని విడిపించి ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో భారతదేశం ఒక బలమైన దేశంగా నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పాలన కాలంలో 24 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో పేదలకు పంపిణీ చేసిన భూములను గత 10 సంవత్సరాలు పరిపాలించిన వారు ధరణి పేరుతో రకరకాల ఇబ్బందులకు గురిచేసి పేదల భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు. నాడు పంచిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదల అస్తిత్వాన్ని, హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. పీవీ నరసింహారావు మార్గాన్ని ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

**- పీవీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి**

మాజీ ప్రధాన మంత్రి , భారతరత్న పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడి గా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా తెలుగు వ్యక్తి అయిన పీవీ దేశానికి ఎనలేని సేవలను అందించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి మట్టా రాగమయి ,టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదు

65 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తుందని.. హైదరాబాద్ కు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, ముంబై పోటీ కాదు న్యూయర్,టోక్యో,సింగపూర్ లతో మనం పోటీ పడాలన్నారు. నగరాభివృద్ధి కి కొందరు అవాంతరాలు,అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్,సేమీ అర్బన్ రీజియన్,రూరల్ తెలంగాణ గా విభజించి ముందుకు అడుగులు వేస్తున్నామని ఢిల్లీ నగరం కాలుష్యం కారణంగా నివసించ లేని పరిస్థితిలో ఉందన్నారు. చెన్నై లో వరద కష్టాలు,బెంగుళూరు లో ట్రాఫిక్ కష్టాలు ఉన్నాయి. ముంబై, చెన్నై, బెంగళూరు నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. రాజకీయాల ముసుగులో ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకునే వారిని క్షమించ వద్దు గచ్చిబౌలిలో భూముల్లో ఐటీ కంపెనీలు తీసుకువచ్చి లక్షలాది మంది ఉపాధి కల్పించాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నారని మండిపడ్డారు. గచ్చిబౌలి భూములపైన న్యాయపోరాటం చేసి సాధించుకుని లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మేం ఆగబోమన్నారు. రాబోయే 100 యేళ్లకు సరిపోయేలా నగరాభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం రోడ్ల వెడల్పు, అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్లు నిర్మించబోతున్నామని తెలిపారు. డీజిల్ బస్సు ల వల్ల హైదరాబాద్ లో కాలుష్యం పెరుగుతుందని వాటిని జిల్లాలకు తరలించామన్నారు. నగరంలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సు లసు తీసుకు వస్తున్నాం, ఆటోల కొనుగోలు పైన నిషేధాన్ని తొలగించి ఎలక్ట్రికల్, సీఎన్ జీ ఆటోలకు అనుమతి ఇస్తున్నామన్నారు. నగరంలో నాలాల కబ్జాల కారణంగా వర్షపు నీరు రోడ్ల పైకి వస్తోంది, హైడ్రా తో ఆక్రమణలు తొలగిస్తున్నామని గుర్తుచేశారు. 40 ఏళ్లుగా బీఆర్ఎస్ నాయకుల ఆక్రమణలో ఉన్న బతుకమ్మ కుంట ను అభివృద్ధి చేస్తున్నాం. డిసెంబర్ 9 లోపు విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేస్తామన్నారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ ని నిర్మిస్తున్నాం, ప్రపంచం అంతా భారత్ ఫ్యూచర్ సిటీ వైపు చూస్తోంది, 2029 లో శేరిలింగంపల్లి నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు విడిపోయే అవకాశం ఉందన్నారు. మన్మోహన్ సింగ్, జైపాల్ రెడ్డి వల్ల హైదరాబాద్ కు మెట్రో వచ్చింది పీవీ నరసింహారావు వల్ల ఐటీ వచ్చింది, ప్రధాని మోదీ వల్ల హైదరాబాద్ నగరానికి ఇప్పటివరకు ఏం వచ్చిందో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. బెంగళూరు, చెన్నై, ఏపీ కి మెట్రో రైల్ ఇచ్చారు, గుజరాత్ కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారు, గుజరాత్ కు సబర్మతి, ఢిల్లీ కి యమునా, ఉత్తర ప్రదేశ్ కు గంగా ఇచ్చారు, మరీ మన మూసీ రివర్ ఫ్రంట్ కు ఎందుకు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ పైన ఎందుకు ఈ వివక్ష ఎందుకో చెప్పాలన్నారు. అభివృద్ధి లో భేషజాలు లేవు..మీ వెంట వస్తామని స్వయంగా కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లి నేను అడిగాను నగరానికి వస్తున్న అమిత్ షా ను కలిసి మా మెట్రో కు, ట్రిబుల్ ఆర్ కు, మూసీ కి అనుమతులు ఇవ్వాలని కోరతామన్నారు. మెట్రోలో తెలంగాణ తొమ్మిదో స్థానానికి దిగజారింది, ఇది కిషన్ రెడ్డి కి కనిపించడం లేదా.? ఎవరు కుట్ర లు చేస్తున్నారో, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ప్రజలు గమనించాలనికోరారు.

# తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

తెలంగాణతో పాటు ఏపీలోనూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల జరగనుంది. ఈ మేరకు ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కేవలం 3 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. రాజ్యసభ ఎంపీ, పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 30వ తేదీన నామినేషన్లు స్వీకరించడం, ఉపసంహరణ సైతం అదే రోజు ఉంటుందన్నారు. నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ జులై 1న పూర్తవుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కీలకమైన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ అధ్యక్షుడి మార్పు జరిగింది. బండి సంజయ్ అధ్యక్షుడిగా తెలంగాణలో బీజేపీ బాగా పుంజుకుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఈ క్రమంలో తెలంగాణలో కాషాయ దళం పగ్గాలను బండి సంజయ్ నుంచి కిషన్ రెడ్డి చేతికి అప్పగించింది అధిష్టానం. 2018 ఎన్నికలతో పోల్చితే 2023లో బీజేపీ ఎక్కువ సీట్లు, ఓట్ల శాతంతో స్పష్టమైన మార్పు చూపించింది. ఏపీలో ప్రస్తుతం పురంధేశ్వరి బీజేపీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆమె రాజమహేంద్రవరం లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా సైతం ఘన విజయం సాధించారు.

# లోబీపీని తక్కువ అంచనా వేయొద్దు

## - ఈ లక్షణాలు కనిపిస్తే తస్మాత్ జాగ్రత్త

అధిక రక్తపోటు (హైబీపీ) గురించిన అవగాహన చాలా మందిలో ఉంటుంది. కానీ, తక్కువ రక్తపోటు (లోబీపీ లేదా హైపోటెన్షన్)ను చాలామంది ఒక సాధారణ నీరసంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే, ఆరోగ్య నిపుణుల ప్రకారం హైబీపీ ఎంత ప్రమాదకరమో, లోబీపీ కూడా అంతే తీవ్రమైన సమస్య. దీన్ని సరైన సమయంలో గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉంది.

### - లోబీపీ అంటే ఏమిటి? లక్షణాలు ఎలా ఉంటాయి?

సాధారణంగా ఒక వ్యక్తి రక్తపోటు 120/80గా ఉండాలి. అలా కాకుండా రక్తపోటు రీడింగ్ 90/60 కన్నా తక్కువగా నమోదైతే ఆ పరిస్థితిని లోబీపీగా పరిగణిస్తారు. లోబీపీ ఉన్నవారిలో తరచుగా కొన్ని స్పష్టమైన లక్షణాలు కనిపిస్తాయి. అకస్మాత్తుగా తల తిరగడం, విపరీతమైన నీరసం, వికారంగా అనిపించడం, కళ్లు బైర్లు కమ్మడం, ఏకాగ్రత లోపించడం వంటివి ప్రధానమైనవి. కొందరిలో చర్మం చల్లగా, పాలిపోయినట్టు కనిపించడం, గుండె వేగంగా లేదా చాలా నెమ్మదిగా కొట్టుకోవడం, ఆందోళన వంటి లక్షణాలు కూడా ఉంటాయి. తీవ్రమైన సందర్భాల్లో స్పృహ కోల్పోయే ప్రమాదం కూడా ఉంది.

### - లోబీపీకి కారణాలేమిటి?

శరీరంలో లోబీపీ ఏర్పడటానికి అనేక అంశాలు దోహదం చేస్తాయి. వాటిలో ముఖ్యమైంది డీహైడ్రేషన్. అంటే శరీరానికి అవసరమైనంత నీరు అందకపోవడం. అలాగే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అధికంగా రక్తస్రావం కావడం, గుండె సంబంధిత సమస్యలు, థైరాయిడ్ గ్రంథి పనితీరులో లోపాలు, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, అలర్జీలు, పోషకాహార లోపం వంటివి లోబీపీకి దారితీస్తాయి. గర్భిణులలో కూడా ఈ సమస్య కనిపించే అవకాశం ఉంది. కొన్ని రకాల మందుల వాడకం వల్ల కూడా రక్తపోటు పడిపోవచ్చు.

### - ఆహార నియమాలతో అదుపు సాధ్యమే

లోబీపీ సమస్య ఉన్నవారు వైద్యుల సూచన మేరకు మందులు వాడటంతో పాటు జీవనశైలిలో ముఖ్యంగా ఆహారంలో కొన్ని కీలక మార్పులు చేసుకోవడం చాలా అవసరం.




### - నీరు, ద్రవపదార్థాలు:

లోబీపీకి డీహైడ్రేషన్ ప్రధాన కారణం కాబట్టి రోజూ కనీసం 3 లీటర్ల నీటిని తప్పనిసరిగా తాగాలి. నీటితో పాటు కొబ్బరినీళ్లు, దానిమ్మ, నారింజ వంటి పండ్ల రసాలు తీసుకోవడం వల్ల శరీరానికి కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుతాయి.

### - ఉప్పు వాడకం:

ఉప్పు ఎక్కువగా తింటే ప్రమాదమని భావించి పూర్తిగా మానేయడం కూడా సరికాదు. శరీరంలో సోడియం స్థాయిలు తగ్గినా లోబీపీ వస్తుంది. రోజుకు ఒక టీస్పూన్ (సుమారు 5 గ్రాములు) మోతాదులో ఉప్పు అవసరం.

### - పోషకాహారం:

విటమిన్ బి9 (ఫోలేట్), బి12 లోపం కూడా లోబీపీకి కారణమవుతుంది. అందువల్ల పాలు, గుడ్లు, చేపలు, ఆకుకూరలు, బ్రకోలీ, పప్పుధాన్యాలు, నట్స్, మటన్ లివర్ వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. చికెన్, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

### - ఇతర జాగ్రత్తలు:

లోబీపీ ఉన్నవారు ఉదయం అల్పాహారాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ మానకూడదు. పరిమితంగా టీ, కాఫీ తాగడం వల్ల కెఫీన్ రక్తపోటును తాత్కాలికంగా పెంచుతుంది. అయితే రోజుకు రెండు, మూడు కప్పులకు మించకూడదు. అలాగే రాత్రంతా నానబెట్టిన కిస్‌మిస్‌లు, బాదం పప్పులు తినడం, రోజూ ఒక కప్పు బీట్‌రూట్ రసం తాగడం కూడా మంచి ఫలితాలను ఇస్తుంది.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

# పౌరాణిక చిత్రాల బ్రహ్మ కమలాకర కామేశ్వరరావు

తెలుగు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కమలాకర కామేశ్వరరావు ది. పౌరాణిక సినిమాలకు కేరాఫ్ అడ్రస్ ఆయనదే. తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో దైవ స్వరూపునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, పాత తరానికి చెందిన కొందరిచే చిత్ర పట పూజలు సైతం అందుకున్న ఎన్టీఆర్, పౌరాణిక హీరోగా వెలుగు వెలగడానికి కారణం కమలాకర కామేశ్వరరావు తీసిన సినిమాలే. తెలుగు పౌరాణిక చిత్రాలకు సాటి రాగల పౌరాణికాలు యావద్భారత దేశంలోనే మరే భాషలో లేవు. తెలుగు పౌరాణికాలకు ఆ ఘనతను సాధించి పెట్టిన చిత్రాలు చాలానే ఉన్నాయి. నర్తనశాల, పాండవ వనవాసం లాంటివి ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా మిగిలి పోయాయి. వాస్తవానికి తెలుగు ప్రేక్షకులకు తన సినిమాలతో భక్తి మార్గం పట్టించిన ఘనుడాయన. ఆయన తీసిన సినిమాలు.. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యం. కమలాకర కామేశ్వరావు 1911 అక్టోబర్ 4న మచిలీపట్నంలో జన్మించారు. అక్కడే బి.ఎ పూర్తి చేశారు. మొదట్లో కృష్ణా పత్రికలో 'సినీఫాన్' అన్న పేరుతో సినిమా రివ్యూలు వ్రాసే వారు. విడుదలైన తెలుగు సినిమాలనుబీ న్యూ థియేటర్స్, ప్రభాత్ వారి హిందీ సినిమాలనూ కూలంకషంగా పరిశీలిస్తూ నిశితంగా విమర్శించేవారు. సినిమాల్లో కథ, కథాసంవిధానం ఎలా వున్నాయి? ఆ సినిమాలు టెక్నికల్ గా ఎలా వున్నాయి? అన్న విషయాల మీద ఆయన విమర్శలు సాగేవి. తెలుగు, హిందీ సినిమాలే గాక ఆంగ్ల చిత్రాల గురించి కూడా వ్రాసేవారు. 1931లో నోబెల్ బహుమతి గ్రహీత పెరల్ బక్ రాసిన 'గుడ్ ఎర్త్' నవలను 1937లో సిడ్నీ ఫ్రాంక్లిన్ దర్శకత్వంలో ఇర్వింగ్ తాల్ బర్గ్ సినిమాగా నిర్మించగా, అందులో పాల్‌ముని, లూసీ రైనర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఆస్కార్‌ను గెలుచుకుంది. ఈ సినిమా గురించి కమలాకర నాలుగు వారాలు సమీక్షలు రాశారు. నిశిత దృష్టితో రాసిన ఆ సమీక్షలు పాఠకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన సినిమా విమర్శలకు ఎంతో విలువ ఉండేది. ఆ విమర్శలు విజ్ఞులందరికీ ప్రామాణికంగా ఉండేవి. ఆ విమర్శల్ని చదివి, వాటిలో 'బాగుంది' అని వ్రాస్తేనే ఆ సినిమాలను చూసేవాళ్ళు, బాగలేదని వ్రాస్తే చూడని వాళ్ళు కూడా ఉండేవారు. ఆయాన విమర్శలను నార్ల వెంకటేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం లాంటి ప్రముఖులందరూ ప్రశంసించారు. 'వస్త్రాపహరణం', 'మానసంరక్షణం' చిత్రాల మీద వ్రాసిన విమర్శలే కామేశ్వర రావును సినిమా రంగంలోకి అడుగులు వేసేలా చేశాయి. 1936లో ఆయన సినిమాల మీదున్న మక్కువతో మద్రాస్ చేరారు. స్క్రిప్ట్ మీదున్న పట్టువల్ల. మొదట్లో రచయితగా పని చేశారు. అదే సమయంలోనే కె.వి. రెడ్డి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. ఆయనతో కలిసి అనేక సినిమాలకు స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు. వాహినీ వారి దేవత చిత్రం నుంచి కామేశ్వరరావు అసోసియేట్ గా పనిచేశారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద స్టూడియోగా పేరుపొందిన వాహినీ స్టూడియోకు శంకుస్థాపన జరిగినప్పుడు మట్టి వేసిన వారిలో కామేశ్వరరావు ఒకరు. బందరులో కామేశ్వరరావుకు పింగళి నాగేంద్రరావుతో ఉన్న పరిచయంతో, కామేశ్వరరావు ఆయనను కె.వి.రెడ్డికి, బి.ఎన్.రెడ్డికి పరిచయం చేశారు. అలా తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభా వంతమైన రచయితను పరిశ్రమకు పరిచయం చేసింది కూడా కామేశ్వరరావే. కమలాకర కామేశ్వరావు దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'చంద్రహారం'. ఇది జానపద సినిమాగా తెరకెక్కింది. ఇదే సినిమాను తమిళ వెర్షన్‌లో కూడా చేశారు.ఆ తర్వాత తీసిన 'పెంకి పెళ్లాం' సినిమా చేశారు. ఎన్టీఆర్‌తో కలిసి 'పాండురంగ మహాత్మ్యం' అనే పౌరాణిక సినిమా చేసిన కామేశ్వరరావుకు ఊహించని పేరు వచ్చింది. ఈ సినిమా అప్పటి వరకు గ్లామర్ హీరోగా వెలిగిన ఎన్టీఆర్ ఈ సినిమాలో మరో కోణంలో చూపించి సక్సెస్ అందుకున్నారు. తర్వాత వరుసగా 'శోభ', 'రేచుక్క పగటి చుక్క', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' లాంటి సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చి హిట్స్ అందుకున్నాయి. 'మహాకవి కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు' సినిమాలకు రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు కామేశ్వరరావు. 1962లో వచ్చిన 'గుండమ్మకథ', 'మహామంత్రి తిమ్మరుసు' వంటి వరుస సక్సెస్‌లతో బాక్సాఫీస్ దగ్గర కామేశ్వరావు పేరు మారుమ్రోగి పోయింది. 'గుండమ్మ కథ' సినిమా కుటుంబ కథా చిత్రంగా కామేశ్వరరావుకు మంచి పేరు తెచ్చుకుంది. కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన మరో హిట్ మూవీ 'నర్తనశాల'. ఈ సినిమాతోనే ఎస్.వి.రంగారావుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని ఉత్తమ నటుడిగా ఎస్వీఆర్ అవార్డు అందుకున్నారు. అంతకు ముందు కమలాకర దర్శకత్వంలో వచ్చిన 'పాండవ వనవాసం' సినిమా కూడా కామేశ్వరరావుకు మంచి పేరు తీసుకొచ్చింది. పౌరాణిక సినిమాల్లో అదే ఆయన ఫస్ట్ మూవీ. ఆ తర్వాత 'శకుంతల', 'శ్రీకృష్ణ తులాభారం', 'కాంభోజరాజు కథ', 'శ్రీకృష్ణావతారం', 'కలిసిన మనసులు', 'వీరాంజనేయ' లాంటి సూపర్ హిట్ సినిమాలు దర్శకుడిగా ఆయన ఖ్యాతిని పెంచాయి. పౌరాణికాల మీదున్న పట్టుతో 1972లో కామేశ్వరరావు పిల్లలతో 'బాల భారతం' సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించారు. 1970 ద్వితీయార్థానికి తెలుగులో పౌరాణికాలకు ఆదరణ పెరిగింది. ఒక రకంగా ఎన్టీఆర్ పౌరాణిక హీరోగా ఒక వెలుగు వెలగడంలో కమలకర కామేశ్వరరావు తీసిన సినిమాలే కీ రోల్ పోషించాయి. రామారావు కూడా కమలకర కామేశ్వరరావును తన గురువుగా భావించేవారు. 'కురుక్షేత్రం', అంతగా విజయవంతం కాకున్నా, తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సీతారామ వనవాసం', 'వినాయక విజయం', 'వాసవీ కన్యకా పరమేశ్వరి మహాత్మ్యం', 'సంతోషిమాత వ్రత మహాత్మ్యం', 'శ్రీదత్త దర్శనం', 'అష్టలక్ష్మి వైభవం', 'ఏడుకొండల స్వామి' లాంటి పౌరాణిక సినిమాలెన్నో బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్‌గా నిలిచాయి. దర్శకుడిగా కమలాకర కామేశ్వరరావు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక సినిమాలు చేసినా.. ఆయనకు పేరు సంపాదించి పెట్టినవి మాత్రం పౌరాణికాలే.

అందుకే ఆయన్ని అందరు తెలుగు వెండితెర పౌరాణిక బ్రహ్మగా కీర్తిస్తారు. ఎన్నో అపురూపమైన చిత్రాలలో ప్రేక్షకుల మనసు దోచుకున్న కామేశ్వర రావు 1998 జూన్ 29న కన్ను మూశారు. గ్లాస్గో పంచె, తెల్లని మల్లెపూల వంటి జబ్బా, నెరసిన జుట్టు, నుదుట కుంకుమ బొట్టు... జీవితంలో ప్యాంటు వేయని మూర్తీభవించిన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచిన కమలాకర కామేశ్వరరావు మన మధ్య లేకపోయినా. ఆయన సినిమాలతో ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చిరంజీవిగా నిలిచే ఉన్నారు.

# వట్టుపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లవ కుమార్

ఆందోల్, సంగారెడ్డి జిల్లా వట్టుపల్లి మండల కేంద్రంలో నూతన ఎస్సైగా లవ కుమార్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా మండలంలోని వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు నూతనంగా వచ్చిన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డి శ్రీ వైకుంఠాపురంలో సుదర్శన నరసింహ హోమం

నారాయణఖేడ్, సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠాపురంలో సుదర్శన నరసింహ హోమ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

అనంతరం వెంకటేశ్వర స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని ఆలయ పురవీధుల మీదుగా జరిపించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు.

# త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

పటాన్‌చెరు, పటాన్ చెరు డివిజన్ లోని చిన్న వాగు సమీపంలోని స్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 49 లక్షల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో ప్రహరీ గోడ, చితి మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు ఉన్నారు.

# గద్వాల చేరుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గద్వాల, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల ప్రాజెక్ట్ పర్యటన నేపథ్యంలో శనివారం గద్వాలకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు.

మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, సరితా, తిరుపతయ్యలు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ టి. శ్రీనివాస్ రావు, ఈఎన్సీ, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు ఉన్నారు. అనంతరం మంత్రి కాన్వాయ్ జూరాల వద్దకు బయలుదేరుతారు.

# ఆన్ లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతికతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

### - టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట

సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

### - ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం

ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చెట్లు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం

**- నూర్ మహమ్మద్ అలీ**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. చెట్లునాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం, చెట్లు నాటి కాలుష్యాన్ని నిర్మూలిద్దాం చెట్లను రక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని నినాదంతో ప్రజల్లో చక్కని అవగాహన కల్పించడానికి



ప్లే కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన, చిత్రలేఖన, పెయింటింగ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.జి.యం.నూర్ మహమ్మద్ అలీ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మంత మోసే నేల తల్లి ఋణం ఎన్ని జన్మలెత్తిన తీర్చుకోలేమని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక చిన్న మొక్కను నాటి నేల తల్లి ఆయుష్షును కాపాడి కొంత అయిన ఋణం తీర్చుకోమని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇంటికి ఒక్క చెట్టు ఉండేటట్టుగా ప్రతి మనిషి ఒక మొక్క నాటి, హాయిగా, స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందామని, చెట్లను నాటడం వల్ల గాలి వెలుతురు, మరియు వర్షాలు బాగా పడతాయని ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. మల్లికార్జున నాయుడు, జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్ పుల్లారావు, కో- ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, వైస్ - ప్రిన్స్ పాల్ శ్రీ కీర్తి కోన, డీన్ నాగరాజు, ఐ.పి.యల్. ఇంచార్జ్ వెంకటేశ్ గుప్త, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థినులను తీర్థయాత్రకు పంపిన రాజ్ కుమార్ రెడ్డి

నారాయణపేట,నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహానికి చెందిన అనాధ విద్యార్థినులు, సిబ్బంది బిఆర్‌పిసి రాజ్ కుమార్ రెడ్డి సహకారంతో తీర్థయాత్రకు బయలుదేరారు. పేట డిపోకు చెందిన బస్సులో సంబంధిత అధికారులు వారిని తీసుకెళ్లారు. డిపో మేనేజర్ లావణ్యతో కలిసి డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి బస్సు యాత్రను శనివారం ప్రారంభించారు. వసతి గృహం నిర్వాకుల విజ్ఞప్తి మేరకు ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

# గ్రామ స్వరాజ్యం స్థాపిస్తాం: ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ, గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ స్వరాజ్యం స్థాపిస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం ఆనందగిరి మండలంలోని వాయల సీంగారంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. దశలవారీగా అన్ని గ్రామాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అన్ని సదుపాయాలతో కూడిన భవనాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు ఉన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు తాజా సమాచారం

నాగార్జునసాగర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారాన్ని ప్రాజెక్ట్ అధికారులు శనివారం వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 514.20 అడుగులుగా ఉందని అధికారులు తెలిపారు.

కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. జలాశయానికి అవుట్ ఫ్లో 450 క్యూసెక్కులు, ఇన్ ఫ్లో నిల్ క్యూసెక్కులుగా ఉందని తెలిపారు.

# రాథోడ్ సురేందర్‌ను సత్కారించిన మాజీ జడ్పీటీసీ

ఎల్లారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు

సదాశివనగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావు సత్కరించారు. సదాశివనగర్ మండలం సజ్జ నాయక్ తండా కు చెందిన సురేందర్ గిరిజన అభివృద్ధికోసం అయన చేస్తున్న కృషి అభినందనీయం రాజేశ్వర్ అన్నారు.

## అగ్రికల్చర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ కి విన్నపాలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కి సురేందర్ మోహన్ ఐఏఎస్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ అధికారి నిన్న శనివారం ఉదయం బోయిన్ పల్లి మార్కెట్లో ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు చెందిన శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మొత్తం తెలంగాణ రాష్ట్రంలో రైతులకు చెందిన కొనుగోలు, విక్రయాలు ఆన్ లైన్ ద్వారా ఏ విధంగా జరుగుతుందో పరివేక్షించారు."ఈ నామ్"పోర్టల్ ద్వారా రైతులకు ఏ విధమైన సేవలు అందుతున్నాయి, ధరల పట్టికలో మార్పులు చేర్పులు ఏమైనా అవసరమా అన్న కోణంలో పరిశీలించారు. అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ కార్యాలయానికి వచ్చిన అగ్రికల్చర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ అధికారి సురేందర్ మోహన్.కమిటి ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు నేతృత్వంలో ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.అనంతరం స్థానికంగా నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పనలో చోటు చేసుకుంటున్న సమస్యలు ఒక్కొక్కటిగా వివరించారు. అదిగాక గత మూడున్నర ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న "వే -బ్రిడ్జ్"విషయం పై సురేందర్ మోహన్ కి క్లుప్తంగ వివరించారు.అసలైనా మరో విషయం ఏమిటంటే మార్కెట్లో గత ఇరవై సంవత్సరాలుగా మంచి నీటి సరఫరా లేక సమస్యలకు చిరునామాగా నిలిచిన మార్కెట్ కమీషన్ దార్లు, వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేస్తే మార్కెట్లో చోటు చేసుకుంటున్న మౌళిక సమస్యలు పారద్రోలినట్లే అన్నారు కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు. సానుకూలంగా స్పందించిన అగ్రికల్చర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ అధికారి సురేందర్ మోహన్.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న, గ్రేడ్ టూ సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ ఖాజా, కమిటీ వైస్ చైర్మన్ దేవేందర్, సభ్యులు అస్లం, ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో మెడి స్టార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**భోజనం సమయపాలన నేటి సమాజానికి చాలా అవసరం**

**గ్యాస్ట్రిక్ సమస్యతో సంబంధం లేని వ్యాధులు మన చెంత**

**ఆకు కూరలు,కాయ కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి**

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** నగరంలో ప్రజల జీవన విధానాల్లో పలు విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.ఉపాధి కోసం సిటికి చేరిన సిటిజన్లు. తిండి విషయంలో వేళ పాల లేకుండా సమయం దొరికినప్పుడల్లా కాస్తంత జంగ్ ఫూడ్ పొట్టలో వేస్తూ, ఆరోగ్య సమస్యలకు కేంద్ర బిందువు అవుతున్నాడు.కుటుంబ భోజనానికి వ్యస్తీ పలుకుతూ, కొత్తదనానికి దగ్గరౌతున్నారు. తీర చూసేసరికి ఎక్స్ రైలో సంబంధం లేని రోగాలు తన పొట్టలో దాచుకుంటున్నారు. దేశానికే రెండో రాజధానిగా నిలిచిన హైదరాబాద్. ఇలాంటి మహానగరంలో దేనికి దానికే అది సాటి. సుమారు కోటికి పై చిలుకు ఉన్న జనాభాలో అరవై శాతం ప్రజలు వివిధ రకాల రుగ్మతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైద్రాబాద్ మహానగరంలో ప్రతి వంద మీటర్లకు ఓ కార్పొరేట్ హాస్పిటల్స్ దర్శనమిస్తాయి. దీంట్లో ముఖ్యంగా పెద నిరుపేదలు ముప్పై శాతం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.రోగంపెద్ద స్థాయిలో ఇబ్బంది పెడుతుంటే, ఆర్థికంగా అట్టడుగు స్థాయిలో కొట్టుమిట్టాడుతున్న సామాన్యులు.ఇలాంటి వారి కోసం ప్రభుత్వం వైపు నుంచి ఆరోగ్య శ్రీ, కొన్ని స్వచ్ఛంద సంస్థలు ద్వారా వివిధ రకాల రుగ్మతలకు ఉపశమనం కలిగించే విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల వారికి కాస్తంత ఉపశమనం కలుగిస్తుంది.ఈ నేపధ్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నిన్న శనివారం ఉదయం మెడి స్టార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు.ఆయన మాట్లాడుతూ మొదటిగా "మెడి స్టార్ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారు. అదిగాక మార్కెట్లో గుమాస్తాలు, హమాలీలు, చాటగాండ్లు ప్రతి రోజూ స్థాయికి మించిన పనులు చేస్తూ వారి ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నారు.ఇవాలా రేపు ప్రజలను సమస్యలు ఏ రూపంలో ఆవహిస్తున్నాయో కాస్త రెండు నిమిషాలు ఆలోచిస్తే చాలు. ఇరుగు-పొరుగు ఇండ్లల్లో ఒక్కరైనా ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు.దయ చేసి మీ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నదని చిటికనేలుతో దూరం పెడితే,సమస్య చాంతాడై నిన్ను కబళిస్తుంది. మరో విషయం ఏమిటంటే అందరూ సంపాదన ఆలోచనలో పడి పరిషాన్లు కొని తెచ్చుకోవడం సరికాదన్నారు మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు.మనం బాగుంటే కుటుంబ బాగుంటుంది, అలాగే సమాజం కూడా సంతోషంగా ఉంటుందన్నారు. ఇక అసలు విషయానికి వస్తే ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది, ఎందుకంటే బోయిన్ పల్లి మార్కెట్ లో ప్రతి ఒక్కరూ మెడి స్టార్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని, వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ఔషధాలు కూడా తీసుకున్నారు.గత



కొన్నేళ్లుగా నెనెప్పుడు ఇంత "ఆనందం" గా లేనన్నారు చైర్మన్.అలాగే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వారి సంఖ్య సుమారు ఎనిమిది వందల మందిగ గుర్తించారు నిర్వాహకులు.మరో విషయం ఏమిటంటే వైద్యులు ఇచ్చిన ఔషధాలు సమయానికి వేసుకుంటూ రోగాన్ని పారద్రోలే విధంగా ముందుకు సాగండి.మరో వైపు ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన "మెడి స్టార్ హాస్పిటల్"వైద్యులు: డాక్టర్: వేంకటేశ్వర్లు మ్యానేజింగ్ డైరెక్టర్,రాజ్ సిఇవో, డాక్టర్: సంతోష్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్: మాధురి గైనకాలజిస్ట్, డాక్టర్:షెరిజా జనరల్ సర్జన్,డాక్టర్: నాజిమ్ ఆర్థోపెడిక్, డాక్టర్: పెంచలయ్య ఫిసీయోతరపి, డాక్టర్:నవీన్ కార్డియాలిస్టు, సంధ్యా రాణి జనరల్ మేనేజర్, విఘ్నేశ్వర్ ఎంజిఎం, బోయిన్ పల్లి కమిటీ వైస్ చైర్మన్ దేవేందర్, సభ్యులు ఆకాష్ రెడ్డి,సంతు జూలియస్, కృష్ణరెడ్డి, డి.సి.ప్రభకర్, అద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మాజీ ప్రధాని పివీ నరసింహారావు జయంతి వేడుకలను మేడ్చల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని వేడుకలను నిర్వహించారు.మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండల అధ్యక్షులు రమణా రెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ గువ్వ రవి ముదిరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకు రాజు మాజీ వైస్ చైర్మన్ చిర్ల రమేష్ సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ చాపరాజు మాజీ కౌన్సిలర్ దేవా మాజీ కౌన్సిలర్ మధుకర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దండు శ్రీకాంత్ ఎస్సీ సెల్ జిల్లా శ్యామ్ మేడ్చల్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు రంజిత్ ముదిరాజ్, నాయకులు బిపిటి రాజు, నాగేశ్వరరావు బాల మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా నరసింహారావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

# "హై టెక్"స్థాయిలో ప్లాస్టిక్ పై ప్రచారం






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** దేశంలో ఉన్న మెట్రో పాలిటిన్ నగరాల్లో ప్రజల జీవన విధానాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటాయి.ప్లాస్టిక్ వాడడం వల్లన పర్యావరణానికి, ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల సముద్రాలు, నేల, గాలిని విపరీతంగా కాలుష్య బారినపడుతాయి. అదిగాక పర్యావరణ వ్యవస్థలు ఏవైతే ఉంటాయో వాటిపై కూడా ప్రభావితం చూపుతాయి. నగరంలో మనకు కన్పించే జీవరాశులు ఈ ప్లాస్టిక్ బారిన పడి వివిధ రుగ్మతలతో మరణానికి చేరువైతున్నాయి.అలాగే గాలిలొ విషపూరితమైన రసాయనాలను విడుదల చేస్తూ పర్యావరణాన్ని సమస్యల వడిలోకి నెట్టుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, గాలి, నీరు కలుషితం చేస్తున్నాయి.ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుంది.అదిగాక ధరణిలో విషపదార్థాలు చేరి భూసారం తగ్గిపోతుంది. మరో విషయం ఏమిటంటే మెట్రో పాలిటిన్ సిటిలో ఉంటూ "వీకెండ్ స్పెషల్ ప్రొగ్రాం"అంటూ సముద్ర తీర ప్రాంతాలకి చేరి తమతో తెచ్చుకున్న "ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్,కవర్స్ ఉపయోగించిన తర్వాత తీరప్రాంతంలో వదిలేసి సమస్యలకు కేంద్ర బిందువు అవుతున్నారు. ఇదిలా ఉంటే నగరంలో ప్రజలు అత్యధికంగా ప్లాస్టిక్ వాడకంలో వారికి వారే సాటి!ముఖ్యంగా నగర జీవి"ఈజీ క్యారీ"పై ఎక్కువ మక్కువ చూపుతున్నారు.పెద్ద పెద్ద "మాల్స్ లో ప్లాస్టిక్ స్థానంలో "జూట్ బ్యాగులు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఇక చిన్న చిన్న దుకాణాల్లో ప్లాస్టిక్ వాడకం భయంకరంగా ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు వాడకం తర్వాత మురికి కాలువలో వేయడం వల్ల వర్షకాలంలో వరదలు భీభత్సంగా పడుతే ఆ నాలాలు ప్రవహించే సమయంలో ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి ప్రవాహాన్ని అడ్డుకుని జనజీవనాన్ని అతలాకుతలం చేస్తుంది .ఇన్ని నష్టాలు ఉన్నప్పటికీ నెటిజన్లల్లో మార్పు రాకపోవడం గమనార్హం.ప్లాస్టిక్ ను నిషేదించిండి అంటున్న పసి ప్రాణాలు: పర్యావరణ పరిరక్షణ పాటు పడండి అంటూ హైటెక్ మోడ్రన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రజనీ ప్రభీష్ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు హైటెక్ స్కూల్ విద్యార్థులచే పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.హైటెక్ మోడ్రన్ హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల యాజమాన్యం హరగోపాల్, డైరెక్టర్ స్వాతీ సహకారంతో ప్రత్యేక శ్రద్ధలు తీసుకుని నాణ్యమైన విద్యతో పాటు టెక్నాలజీ, సైన్స్, కంప్యూటర్, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వలన జరిగే నష్టాలు తదితర అంశాలపై బోధించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

సుమారు 600 మంది విద్యార్థులు ప్రజల సంరక్షణ, వాతావరణం కాలుష్యం కాకుండా ప్లాస్టిక్ వలన కలిగే నష్టాల విషయంలో ప్లాస్టిక్ నిషేధం,పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై అటు ప్రజలకు, ఇటు విద్యార్థులకు ఆమె చాలా చక్కగా తెలియజేశారు.కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ప్రసిద్ధి చెందిన హైటెక్ మోడ్రన్ హైస్కూల్లో శనివారం ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్స్, పీటీ సార్లు, స్కూల్ సిబ్బందితో విద్యార్థులు ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ స్కూల్ నుంచి స్వర్గధామ కాలనీ, డైరీ ఫారం రోడ్డు ఎదురుగా ఉన్న కాలనీల గుండా విను సొంపుగా, చూడముచ్చటగా జరిగింది. ప్రిన్సిపాల్ తో పాటు స్కూల్ టీచర్స్, విద్యార్థులు ఈ నవీన యుగంలో టెక్నాలజీ యుగంలో పర్యావరణ పరిరక్షణ కోసం ,ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు రోజు రోజుకు పెరిగి పోతుందని, కేవలం మానవలోకానికే కాకుండా, భూమిపై జీవిస్తున్న జీవరాశులు, సముద్రం, నదులు, చెరువులోని జీవరాశులకు తీవ్ర నష్టం వాటిల్లితుందని పేర్కొన్నారు. ప్రజలు ప్లాస్టిక్ విషయంలో మాత్రం ప్రత్యేక

## మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణారెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ గువ్వ రవి ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేకు రాజు,మాజీ వైస్ చైర్మన్ చిర్ల రమేష్,సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి,మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ చాపరాజు, మాజీ కౌన్సిలర్ దేవా మాజీ కౌన్సిలర్ మధుకర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దండు శ్రీకాంత్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ మేడ్చల్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు రంజిత్ ముదిరాజ్, నాయకులు బిపిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత్రి రేడియో వ్యాఖ్యాత శ్రీలక్ష్మి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మత్తు పదార్థాలతో యువత జీవితాలు నాశనమవుతు న్నాయని ప్రముఖ రచయిత్రి, రేడియో వ్యాఖ్యాత ఐనంపూడి శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. భయానక పరిస్థితుల్లో ఉన్న మన తెలుగు రాష్ట్రాల యువతను మాదక ద్రవ్యాల నుంచి కాపాడుకోవడం ఒక సవాలుగా మారిందని అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా గౌడవల్లి లోని సాకేత్ ప్రణామం లో మేధో వికాస వేదిక ఆధ్వర్యంలో ' సమకాలీన అంశాలు – ఆచరణీయ ఆలోచనలు ' అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ రచ్చయిత్రి, రేడియో వ్యాఖ్యాత ఐనంపూడి శ్రీలక్ష్మి మాట్లాడుతూ యుద్ధాల కంటే మాదక ద్రవ్యాలు దేశాన్ని నాశనం చేస్తాయన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల పద్ధతిగా ఉండాలని, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. టీవీ5 ప్రతినిధి ఇడుపులపాటి సాంబశివరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సురేఖ నృత్యం, పలువురి సందేశాత్మక పాటలు , నాటికలు సభికులను ఆకట్టుకున్నాయి.ఈ సమావేశాన్ని కంఠమనేని కుమారి నిర్వహించగా అక్షరయాన్, అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ , సీతాస్ చారిటబుల్ ట్రస్టు, జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు నాగేశ్వరి , సుధాశేఖర్ , శ్రీదేవి , వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు తృటిలో

# తప్పిన రోడ్డు ప్రమాదం

**-ప్రమాదంలో ఎవ్వరికి ఏమి కాకపోవడంతో**

**ఊపిరి పీల్చుకున్న అభిమానులు**



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మెట్పల్లి లో పర్యటించారు. మెట్ పల్లి మండలం అరపేట్ శివారులో మంత్రి ప్రయాణిస్తున్న కారు ముందు చక్రాలు ఊడిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మెట్ పల్లి పర్యటన ముగించుకుని ధర్మపురి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఏమి కాకపోవడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్



మరో వాహనంలో వెళ్లిపోయారు. కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు, కోరుట్ల డిఎస్పీ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

## క్షయ నిర్మూలనతో సుస్థిర అభివృద్ధి సాధ్యం





**ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్)** క్షయ రహిత భారత్ లక్ష్యం విజయవంతం అయ్యేందుకు ప్రతి పౌరుని సహకారం ఎంతో అవసరమని యం.ఓ.ఎచ్.ఎవ్.డబ్ల్యు జాయింట్ సెక్రెటరీ పుస్పేంద్ర రాజ్ పూత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని నందనవనం బస్తీ దవాఖానలో నిర్వహించిన టీబి ముక్త్ అభియాన్ ఐ.ఎచ్.సి క్యాంప్ లో పాల్గోన్న ఆయన మాట్లాడుతు 2025 నాటికి క్షయవ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించాలనే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమమే టీబి ముక్త్ భారత్ అని తెలిపారు. ఈ కార్యక్రమం కింద సమాజ భాగస్వామ్యం, ఆర్థిక సహాయం, అధునాతన వైద్యం, ప్రభుత్వ విధానాలతో క్షయ వ్యాధిని నిర్మూలించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గోన్న రాష్ట్ర క్షయ నియంత్రణ విభాగం జాయింట్ డైరెక్టర్. డాక్టర్ ఏ.రాజేషం మాట్లాడుతు క్షయ నిర్మూలనలో భాగంగా వంద రోజుల ప్రచార కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు.2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలించి క్షయ రహిత భారత్ లక్ష్యాన్ని సాదించాలని పిలుపునిచ్చారు చికిత్స సమయంలో రోగులకు అదనపు సహాయం అందించడం కోసం సమాజంలో అవగాహన కల్పించే ఉద్యేశమే వంద రోజుల ప్రచార కార్యక్రమ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో క్షయవ్యాధి గురించి అవగాహన కల్పించడం, వ్యాధి నిర్మూలన చర్యలను ప్రోత్సహించడం, చికిత్సలో ఉన్న రోగులను నిక్షయ్ పోర్టల్ ద్వార పర్యవేక్షించడం, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, గ్రామ సభలలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను వ్యాధినుండి ముఖ్య ఉద్యేశమని తెలిపారు. దేశంలో క్షయవ్యాధి ఒక పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని, ప్రపంచంలోనే అత్యధిక టీబి కేసులు మన దేశంలోనే నమోదవుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా, టీబీ కేసులను నియంత్రిండానికి వ్యాధిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణధికారి డాక్టర్. పాపారావు, క్షయ నియంత్రణ సిబ్బంది పాల్గోన్నారు.

## మహిళా జర్నలిస్టు స్వేచ్ఛ మృతి

# జర్నలిజానికి తీరని లోటు

- ప్రభుత్వ విప్: ఆది శ్రీనివాస్
- సీనియర్ జర్నలిస్ట్ స్వేచ్ఛ వోటార్కర్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం





**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** సీనియర్ మహిళా జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ అకాల మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె మరణ వార్త తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు ."స్వేచ్ఛ విలక్షణమైన శైలి, సాహసోపేతమైన ప్రశ్నలు, సమకాలీన సమస్యలపై గల అవగాహనతో మీడియా రంగంలో ఎంతో ప్రతిష్ఠ పొందారు. ఆమె పాత్రికేయ రంగానికి గర్వకారణంగా నిలిచింది. ఆమె మృతితో జర్నలిజం ఒక నిజాయితీతో కూడిన గొంతును కోల్పోయింది," అని ఆయన పేర్కొన్నారు.ఈ దుఃఖ సమయంలో స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- రుద్రంగిలో కళ్యాణలక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం,రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ.6,66,000 విలువ గల 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన నలుగురికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి మద్దతుగా నిలుస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఏ ఆపదలోనైనా ప్రజలు ప్రభుత్వాన్ని ఆశ్రయించవచ్చు. ప్రభుత్వం అండగా ఉంటుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,లబ్ధిదారులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాజేడు నాగారం పంచాయతీలో

# మలేరియా డెంగు ఇంటింటి సర్వే



**వాజేడు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా వాజేడు మండలంలోని వాజేడు నాగారం పంచాయతీలో ఇంటింటి సర్వేలో భాగంగా మలేరియా డెంగు చికెన్ గున్యా వంటి వ్యాధులు పట్ల సర్వే నిర్వహించడం జరిగింది డెంగుకి కారణమైన దోమలు కుట్టకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చి నీరు తాగాలని ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని ఇంటిలో పెద్దలుపిల్లలు దోమతెరలు వాడాలననివైద్యాధికారి మధుకర్ పర్యవేక్షించి చెప్పడం జరిగినదిఈ నెలలో నమోదైన క్షయ పేషెంట్ల ఇంటి వద్దకెళ్లి పరీక్షించడం జరిగింది మురికి కుంటలలో ఆశా కార్యకర్తలతో తిమోపాస్ మందు చెల్లించడం జరిగింది ఈ వైద్య శిబిరంలోపరీక్షించుకున్న వారి సంఖ్య 36గర్భవతులు. నాలుగు. బాలింతలు రెండు క్షయ వ్యాధిరెండు రక్తపోటుతో మధుమేహం. రక్తపూత సేకరణ రెండు ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు నాలుగు వైద్యాధికారి నెగిటివ్గా గా నిర్ధారణ చేయడం జరిగిందికార్యక్రమంలో అధికారి మధుకర్ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## శ్రీకాళహస్తిలో ప్రెస్ అండ్ పోలీస్ అనే స్టిక్కర్ లు అతికించుకుని దృవినియోగం




**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రెస్ అండ్ పోలీస్ అనే స్టిక్కర్ లు చాల మంది అర్హతలేని వాళు వేసుకోని వున్నారని సమాచారం తో స్పెషల్ డ్రైవ్ కట్టడి చెయ్యండం జరుగుతున్నదని డిఎస్పీ కె.నరసింహ మూర్తి తెలిపారు.ఎవరైతే పోలీస్, ప్రెస్ స్టిక్కర్ అతికించుకుని దృవినియోగం చేస్తున్నారో అలాంటి వారిని గుర్తించి తొలగించడం కారిక్రమం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ గోవిందు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు వారి సిబ్బంది టూ టౌన్ పరిధిలో సిఐ నాగార్జున రెడ్డి వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.శ్రీకాళహస్తి పట్టణంలో ఎటు చూసినా ద్విచక్ర వాహనాలతో పాటు కార్ల మీద కూడా పోలీసు ప్రెస్ స్టిక్కర్లు దర్శనమిస్తున్నాయి.ఆధారాల్లేని వారు స్వయంగా తొలగించుకోవాలని లేదంటే తాము చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# వాడ బలిజ'లకు మత్స్య సహకార సభ్యత్వాలను వెంటనే ఇవ్వాలి

ఏజెన్సీ లో నివసిస్తున్న వాడ బలిజ'లకు చెరువు'లపై పూర్తి హక్కులు కల్పించాలి

డర్ర దామోదర్

తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు



**ములుగు (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షుడు డర్ర దామోదర్ అధ్వర్యంలో హైదరాబాద్'లోని తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతమంతట లక్షలాది జనాభాగా నివసిస్తున్న మాకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అందకపోవడం దురదృష్టకరమని తెలిపారు ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్నటువంటి చెరువుల్లో, కుంటల్లో ప్రాజెక్టులలో వేసే చేప పిల్లల పెంపకం, చేపల వేట పై సాంప్రదాయ మత్స్యకారులమైన మాకు సర్వహక్కులు కల్పించాలని కోరారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లాల్లో గోదావరి తీర ప్రాంతంలో కొంత భాగం భద్రాచలం ఐటిడిఏ ఎటురునాగారం ఐటీడీఏ పరిధిలో 1/70 యాక్ట్ అమలులో ఉన్నందున మా యొక్క వాడ బలిజ కులస్తులకు అన్యాయం జరుగుతుంది అని తెలియజేశారు .వేల సంవత్సరాలుగా మా తాత, ముత్తాతల నుండి జీవనం సాగిస్తూ ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన మమ్మల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం జరిగేటట్లుగా చూడాలని, ముఖ్యంగా ప్రభుత్వం తరఫున పూర్తి విచారణ జరిపించి వందలాది సంవత్సరాలుగా నివసిస్తున్న బీసీలమైన మాకు 42 % హక్కులు కల్పించాలని, లేనియెడల జనాభా ప్రాతిపదికన ఎస్టీ జాబితాలో చేర్పించేటట్లుగా తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మత్స్య లైసెన్సుల విషయంలో జాప్యం జరుగుతుందని అక్కడ ఉన్నటువంటి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలియజేయగా వెంటనే స్పందించిన మత్స్య శాఖ చైర్మన్ ఫోన్ లైన్ లో సంబంధిత ములుగు జిల్లా అధికారులతో మాట్లాడి విషయం తెలుసుకోగా చట్టపరమైన అడ్డంకులు ఏమైనా ఉంటే మార్కెటింగ్ సొసైటీలు వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.

మార్కెటింగ్ సొసైటీలు గతంలోనే ఉన్నాయని తెలియజేయగా గతంలో ఉన్నప్పుడు కొత్త సభ్యత్వాలు ఎందుకు చేర్పించుకోవట్లేదని అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసి, వాజేడు మండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామానికి చెందిన 191 ఫైళ్ల విషయం గత ఆరు నెలలుగా ఆఫీసుల చుట్టూ తిరిగిన పట్టించుకోవట్లేదని తక్షణమే మార్కెటింగ్ సొసైటీలో చేర్పించాలని సూచించారు గోదావరి ప్రాంతంలోని జిల్లాలోని ప్రతి మండలం నుంచి సభ్యత్వాలు తీసుకొని ఒక సెట్ జిల్లా అధికారికి, మరో సెట్ హైదరాబాద్ తన కార్యాలయానికి కి పంపించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు మండలాల కలిపి ఒకటే సొసైటీ ఉండడం ఏమిటని వెంటనే అది విడదీసి ఏ మండలం ఆ మండలానికి మత్స్య సొసైటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు మెట్టు ధనరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, వాజేడు మండల యూత్ ప్రెసిడెంట్ బొల్లె విజయబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పుల రామకృష్ణ, అల్లి నరేష్, ముత్తబోయిన ప్రసాద్, అల్లి రాంబాబు, గగ్గూరి క్రిష్ణార్జునరావు, కొప్పుల మల్లికార్జునరావు, మెట్టుబెల్లి సుధాకర్, కొప్పుల నారాయణ, కొప్పుల అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో దొంగలం దొరకబెట్టిన పోలీసు లకు అభినందనలు.




**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణానికి చెందిన ఇల్లెందుల వెంకటేశ్వర్లు తండ్రి పేరు: బాపు, 48 సంవత్సరములు, కులం: వైశ్య అనునతడు తేదీ 22-06-2025 రోజున ఉదయం పని నిమిత్తం ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ కు వెళ్లి తిరిగి తేదీ 24-06-2025 రోజున ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండి ఇంట్లో ఉన్న టీవీ, ల్యాప్ టాప్, ట్యాబ్, వెండి వస్తువులు మరియు 20వేల రూపాయలు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినారని ఫిర్యాదు చేయగా మంథని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయనైనది, కేసు పరిశోధనలో భాగంగా సీసీ కెమెరాల ద్వారా ఇట్టి కేసును చేదించి తేదీ: 28-06-2025 రోజున మంథని పట్టణానికి చెందిన తిరునహరి రాజనర్సింహస్వామి ఏ రాజు, తండ్రి పేరు: సుధాకర్, వయస్సు 41 సంవత్సరాలు, కులం: సాతాని అయ్యవార్లు అనునతన్ని అరెస్టు చేసి టీవీ వెండి వస్తువులను స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించనైనది. కేసును చేదించిన మంథని ఎస్ఐ డి రమేష్ ను, రామగిరి ఏఎస్ఐ స్వామి, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రాజ్ కుమార్, శివ, అశోక్ లను సిఐ బి రాజు అభినందించారు

## మున్సిపల్ అభివృద్ధికి తమ సహకారం అందిస్తాం

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నరసింహారెడ్డి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మునిసిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.చంద్ర ప్రకాష్ ను మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహా రెడ్డి దంపతులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ దీపిక నరసింహారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని, మునిసిపల్ ప్రగతికి ఎల్లపుడు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఈ విజయ లక్ష్మి మేనేజర్ శ్రీదేవి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి గీతాశ్రమంలో నేడు ధన్వంతరి యజ్ఞం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమంలో నేడు ధన్వంతరి యజ్ఞం ను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ యజ్ఞం ప్రారంభమవుతుందని, ధన్వంతరి యజ్ఞం చేయడం వల్ల ఆరోగ్య ప్రాప్తి, దీర్ఘకాలం అనారోగ్యం నుండి విముక్తి కలుగుతుందన్నారు. ధనవంతుడి యజ్ఞంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆశ్రమ ప్రతినిధులు కోరారు.

## ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగ జరుపుకోవాలి




**కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)** ఈనెలలో జరగబోవు ఆషాఢం బోనాల జాతర ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో శాంతి సమావేశం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ స%శీ%స్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తాగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు.మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# తేలు కాటుతో బాలిక మృతి

- ఆర్ఎంపి వైద్యం వైఫల్యం పై తల్లిదండ్రుల ఆవేదన
- అడిషనల్ ఎస్పీ మృతదేహాన్ని పరిశీలన
- పోలీసులు నిర్లక్ష్య కోణంలో దర్యాప్తు





**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఎనిమిదేళ్ల బాలిక తేలు కాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. కుదూరిక మహళ (8) అనే చిన్నారి జూన్ 19న తేలు కాటుకు గురైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆరోగ్యం విషమంగా మారడంతో తల్లిదండ్రులు స్థానిక ఆర్ఎంపి డాక్టర్ సంజీవ్ను సంప్రదించగా, ఆయన వచ్చి బాలికకు ఇంజెక్షన్లు వేసి "ఏమీ కాదు, త్వరగా కోలుకుంటుంది" అంటూ ఇంటికి వెళ్లిపోయినట్టు వారు వాపోయారు. అయితే, మరుసటి రోజు బాలిక అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో, సదరు వైద్యుని సూచన మేరకు వేములవాడలోని ఓ ప్రైవేట్ పిల్లల ఆసుపత్రికి తరలించారు.వైద్యులు నాడీ వ్యవస్థ బలహీనమైందని గుర్తించి కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వెంటిలేటర్ పై చికిత్స అందించినప్పటికీ శనివారం ఉదయం మహళ మృతి చెందింది.ఈ నేపథ్యంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య వేములవాడలో బాలిక మృతదేహాన్ని పరిశీలించి సంఘటనపై వివరాలు సేకరించారు. ఆయనతో పాటు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ కూడా ఉన్నారు. డాక్టర్ సంజీవ్ వైఖరి పట్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యమే బాలిక మృతికి కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



# తమ్ముడు హీరోయిన్.. నితిన్‌తో రెండు గంటలే

పాన్ ఇండియా స్థాయిలో బ్లాక్ బస్టర్ అయిన 'కాంతార' సినిమాతో పాపులారిటీ సంపాదించిన కన్నడ అమ్మాయి సప్తమి గౌడ. ఆ సినిమా తర్వాత ఆమెకు బహు భాషల్లో అవకాశాలు వస్తున్నాయి. హిందీలో 'వ్యాక్సిన్ వార్'తో పాటు మరో చిత్రంలోనూ ఆమె నటించింది.. ఇక తెలుగులో 'తమ్ముడు' లాంటి క్రేజీ ప్రాజెక్టులో ఆమె అవకాశం దక్కించుకుంది. నితిన్ హీరోగా 'వకీల్ సాబ్' ఫేమ్ వేణు శ్రీరామ్ రూపొందించిన చిత్రమిది. ఇందులో ఆమెతో పాటు వర్ష బొల్లమ్మ నితిన్ సరసన కథానాయికలుగా నటించారు. ఐతే సప్తమి ఇందులో లీడ్ హీరోయిన్లలో ఒకరైనప్పటికీ.. హీరో నితిన్‌తో కేవలం రెండు గంటలు మాత్రమే చిత్రీకరణలో పాల్గొందట. తనది సినిమాలో ప్రాధాన్యం ఉన్న పాత్రే అయినప్పటికీ.. నితిన్ కాంబినేషన్లో తనకు సన్నివేశాలే ఉన్నాయట. దీంతో కేవలం రెండు గంటలు మాత్రమే నితిన్‌తో చిత్రీకరణలో పాల్గొనే అవకాశం దక్కిందని ఆమె 'తమ్ముడు' ప్రమోషనల్ ఇంటర్వ్యూలో వెల్లడించింది. సినిమాలో తన మీద ఎక్కువగా సోలో సీన్లే తీశారని.. హీరో కాంబినేషన్లో చాలా తక్కువ సమయం చిత్రీకరణ జరగడంతో నితిన్‌తో పెద్దగా మాట్లాడే అవకాశం కూడా తనకు రాలేదని సప్తమి చెప్పింది. 'కాంతార' సినిమాలో తన నటన నచ్చి 'తమ్ముడు' సినిమా కోసం ఎంచుకున్నప్పటికీ.. నేరుగా ఏమీ తనకు సినిమాలో అవకాశం ఇవ్వలేదని.. దర్శకుడు వేణు శ్రీరామ్ ఆడిషన్ చేసి, ఔట్ పుట్ చూశాకే ఓకే చేశారని సప్తమి వెల్లడించింది. తన పాత్ర సినిమాలో కీలకంగా ఉంటుందని.. కథ మలుపు తిరగడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని సప్తమి చెప్పింది. కొన్ని కారణాల వల్ల 'తమ్ముడు' చిత్రీకరణ ఆలస్యమై తన తెలుగు అరంగేట్రం ఆలస్యం అయిందని.. కానీ ఆలస్యం అయినా ఈ సినిమా మంచి ఫలితాన్ని అందుకుంటుందని, తనకు మంచి పేరు తెచ్చి పెడుతుందని సప్తమి ధీమా వ్యక్తం చేసింది. 'తమ్ముడు' వచ్చే శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సెల్వ వినాయకర్ ఆలయానికి యాంత్రిక ఏనుగును బహూకరించిన త్రిష

ప్రముఖ సినీ నటి త్రిష అరుప్పుకోట్టైలోని శ్రీ అష్టలింగ ఆదిశేష సెల్వవినాయకర్ ఆలయానికి గజ అనే యాంత్రిక ఏనుగును బహూకరించారు. దీనిని సంప్రదాయ మంగళవాద్యాలతో ఆలయానికి అందజేసినట్లు పీఎఫ్‌సీఐ నిర్వాహకులు తెలిపారు. ఆలయ వేడుకల కోసం ఒక యాంత్రిక ఏనుగును బహూకరించడం తమిళనాడులో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. చెన్నైకి చెందిన పీపుల్ ఫర్ క్యాటిల్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి త్రిష ఈ పనిచేశారు.ఈ యాంత్రిక ఏనుగును గురువారం జరిపిన ప్రత్యేక కార్యక్రమంలో సంప్రదాయ మంగళవాద్యాల మధ్య ప్రజలకు పరిచయం చేశారు. దాదాపు 3 మీటర్ల పొడవు, 800 కిలోల బరువుతో, రియలిస్టిక్ డిజైన్‌లో రూపొందిన ఈ ఏనుగు– చక్రాలపై నడుస్తూ, భక్తులపై నీరు చల్లడం, తల, చెవులు, దంతాలు కదలించడం లాంటివి చేస్తుంది.మానవీయకోణంలోనే ఈ బహుమతి: రూ.6 లక్షలతో తయారైన ఈ ఏనుగును ఆలయ వేడుకల సమయంలో ఉపయోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అడవి ఏనుగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, వాటికి హాని కలగకుండా మానవీయ మార్గంగా ఈ ప్రయత్నం చేపట్టినట్లు పీఎఫ్‌సీఐ వెల్లడించింది.భక్తులకు వినూత్న అనుభూతి: ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మతివానన్, నగర ఇన్స్పెక్టర్ బాలమురుగన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూల వర్షంతో యాంత్రిక ఏనుగును స్వాగతించారు. అనంతరం దీపారాధన, భరతనాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ యాంత్రిక ఏనుగు వల్ల భక్తులకు వినూత్న అనుభూతి కలుగుతుందని, ఇది ఆలయానికి ఆకర్షణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.



# సోషియో ఫాంటసీ ప్రేమకథ



కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ ప్రేమకథా చిత్రం 'దీర్ఘాయుష్మాన్ భవ'. ఎం.పూర్ణానంద్ దర్శకుడు. జూలై 11న ప్రేక్షకుల ముందుకురానుంది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందిస్తున్న చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఆద్యంతం ప్రేక్షకుల్ని నవ్విస్తుంది. కథానుగుణంగా పాటలకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఓ ఫీల్‌గుడ్ మూవీగా మెప్పిస్తుంది' అన్నారు. సోషియో ఫాంటసీ కథ కావడంతో గ్రాఫిక్స్‌కు పెద్దపీట వేశామని, ఆహ్లాదభరితమైన సన్నివేశాలతో సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ తెలిపారు. నాగినీడు, కాశీవిశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, తాగుబోతు రమేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కిషోర్ మద్దాలి, దర్శకత్వం: ఎం.పూర్ణానంద్.



# 'సాహో' నటుడి తీవ్ర వ్యాఖ్యలు

ప్రకాష్ బెలవాడి.. కన్నడ సినీ పరిశ్రమకు చెందిన టాలెంటెడ్ యాక్టర్. థియేటర్ టీచర్ అయిన ప్రకాష్.. నటుడిగానూ సత్తా చాటారు. 'సాహో' సినిమాలో షిండే అనే కీలక పాత్రతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకున్నారాయన. బేసిగ్గా కన్నడ నటుడే అయినా.. హిందీలో ఆయన అనేక చిత్రాల్లో నటించి మెప్పించారు. అలాంటి నటుడు తన సొంత ఫిలిం ఇండస్ట్రీ మీద ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. కన్నడ ఇండస్ట్రీ అనాగరికమని.. దేశంతో దానంత వెనుకబడ్డ ఫిలిం ఇండస్ట్రీ లేదని ఆయన తీవ్ర వ్యాఖ్యలే చేశారు ఒక ఇంటర్వ్యూలో. తాను కన్నడలో ఓ పెద్ద బేనర్లో నటించిన సినిమా చిత్రీకరణ సందర్భంగా ఎదురైన చేదు అనుభవాన్ని ప్రకాష్ బెలవాడి గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కోసం తాను అడిగిన పారితోషకంలో ఏమీ తగ్గించుకోలేదని.. ఐతే తన రెమ్యూనరేషన్లను నాలుగు ఇన్‌స్టాల్మెంట్లు చేసి ఒక్కోటటిగా ఇచ్చిన నిర్మాణ సంస్థ.. చివరి భాగాన్ని మాత్రం ఇవ్వలేదని ఆయన చెప్పారు. పైగా చివరి రోజు చిత్రీకరణ సందర్భంగా తన కారవాన్లోకి వచ్చిన ప్రొడక్షన్ హౌస్ ప్రతినిధులు.. టాయిలెట్లోకి వెళ్లి నీళ్లు మొత్తం ఖాళీ చేశారని.. పైగా నీళ్లను కారవాన్లో పారబోశారని.. తద్వారా తాను కారవాన్‌ను ఉపయోగించకుండా బయట ఎండలో ఉండేలా చేశారని ఆయన ఆరోపించారు. ఈ నిర్మాణ సంస్థ పేరు తాను చెప్పలేనని.. ఎందుకంటే వాళ్లంటే తనకు భయమని ప్రకాష్ బెలవాడి తెలిపారు. మళ్లీ ఆ బేనర్లో సినిమా చేయమంటే, రోజుకు పది లక్షలు ఇస్తానన్నా తాను నటించనని ప్రకాష్ తెలిపాడు. ఈ బేనర్ అనే కాదని.. మొత్తంగా కన్నడ ఇండస్ట్రీలో పరిస్థితి బాగా లేదని.. వాళ్లకు ఆర్టిస్టులు, టెక్నీషియన్లను గౌరవించడం తెలియదని ప్రకాష్ బెలవాడి తెలిపారు. కన్నడలో అసలు కాంట్రాక్ట్ అన్నది ఉండదని.. దేశంలో ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో కాంట్రాక్ట్ చేసుకోని ఏకైక ఫిలిం ఇండస్ట్రీ అదొక్కటే అని ఆయన అన్నారు. బయటి భాషా చిత్రాల్లో తనకు ఎలాంటి ఇబ్బందీ లేదని.. తనను అందరూ బాగా చూసుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు.

# ధగడ్ ఆగయా..

## నాని 'ది ప్యారడైజ్' నుంచి దర్శకుడి అప్‌డేట్



హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్(%ఉష్ట్రవ్రాఖుతీుఎఅంవ%). దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. తాజాగా ఈ మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు శ్రీకాంత్. ఈ సినిమా సెట్స్‌లోకి నాని ఎంటర్ అయినట్లు తెలిపాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకోబోతున్నట్లు తెలుస్తుంది.ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

# వానలో గొడుగులా.. ట్రెండింగ్‌లో జాన్వీకపూర్, సిద్దార్థ్ మల్హోత్రా ఫొటో



బాలీవుడ్‌లో సూపర్ క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటారు సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీకపూర్. ఈ ఇద్దరు ప్రస్తుతం తుషార్ జలోట దర్శకత్వంలో తెరకెక్కుతున్న పరమ్ సుందరిలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ కొనసాగుతోంది. కాగా సెట్స్‌లో సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీకపూర్‌కు సంబంధించిన అరుదైన ఫొటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.ముంబైలోని మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ ఆఫీస్‌లోకి వెళ్తున్నపుడు జాన్వీకపూర్ తలపై సిద్దార్థ్ మల్హోత్రా రెండు చేతులు చాచాడు. సిద్దార్థ్ మల్హోత్రా వానలో గొడుగులా జాన్వీకపూర్‌ను తడవకుండా చూసుకున్నట్టుగా ఉన్న స్టిల్ ఇప్పుడు నెటిజన్ల మనసు దోచేస్తుంది. జాన్వీకపూర్ సంప్రదాయ చీరకట్టులో పరమ్ సుందరి షూటింగ్ లొకేషన్‌లో క్యూట్‌గా నవ్వుతున్న విజువల్స్ కుర్రకారు మనసు దోచేస్తున్నాయి.

నార్తిండియన్ అబ్బాయి, సౌతిండియన్ అమ్మాయి చుట్టూ తిరిగే కల్చరల్ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో పరమ్ సుందరి తెరకెక్కుతుంది. ఈ మూవీ జులై 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది.సిద్దార్థ్ మల్హోత్రా, కియారా అద్వానీ దంపతులు మరికొన్ని వారాల్లో తల్లిదండ్రులుగా ప్రమోషన్ అందుకునేందుకు రెడీ అవుతున్నారు. కాగా దేవర సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన జాన్వీకపూర్ రాంచరణ్ నటిస్తోన్న పాన్ ఇండియా రూరల్ యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా పెద్దిలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.

# బోయినిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం..! శుభాకాంక్షలు..!!




**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజా కుమార్ ను శనివారం బోయినిపల్లి మండల ప్రెస్ క్లబ్ (ఐజేయు యూనియన్) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి,పూల మొక్కను బహుకరించి,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్నం ప్రసాద్ మాట్లాడుతూ "మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి ప్రశంసనీయం.నూతన ఎస్సై రాజా కుమార్ కూడా ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ సేవలందిస్తారనే విశ్వాసం ఉందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నల్గొండ వేణుగోపాల్, కోశాధికారి కాసారపు శ్రీధర్ గౌడ్, కార్యదర్శి అతికం రాజశేఖర్ గౌడ్, శరత్, శ్రీనివాస్, గణేష్, పెంతల సంపత్, మహేష్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి మండలంలో బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేత : కోరెపు నరేష్
- సంక్షేమ పథకాల అమలుతోనే రాజకీయ పార్టీలకు ప్రజల మద్దతు
- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే తీరు నన్ను ప్రభావితం చేసింది
- తాజా మాజీ మల్కాపూర్ గ్రామ సర్పంచ్ : కోరెపు నరేష్



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు బలపడుతోంది. తాజాగా బోయినిపల్లి మండలంలోని మల్కపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొరెపు నరేష్ శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ**

"ప్రజా సంక్షేమమే మా లక్ష్యం. పార్టీలకన్నా ముందుగా ప్రజల అవసరాలపై దృష్టి సారిస్తున్నాను. మా అభివృద్ధి చర్యలే ప్రజల మద్దతు తీసుకొస్తున్నాయి. నరేష్ లాంటి నాయకులు కాంగ్రెస్‌తో కలవడంతో బోయినిపల్లి మండలంలో మరింతగా కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని ఇలాంటి చేరికలు సూచిస్తున్నాయి." అని తెలిపారు.

**అనంతరం లికోరెపు నరేష్ మాట్లాడుతూ**

"గతంలో బీఆర్ఎస్ పార్టీలో పని చేశాను.కానీ ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ ప్రజలతో దూరమవుతోంది. చొప్పదండి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. ఎమ్మెల్యే సత్యం నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకొని కాంగ్రెస్‌లో చేరుతున్నాను." అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,మండల నాయకులు కొలుపుల ప్రవీణ్ పాల్గొన్నారు. ఇటీవల కాలంలో బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుండడం,పలు గ్రామాల నేతలు పార్టీ మారడం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది.

# పదో తరగతి టాపర్లకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు

**- బొల్లం శ్రీపాల్ రెడ్డి, జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల సన్మానం**




**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆదివారం పురస్కారాలతో సత్కరించారు.ఈ సందర్భంగా బొల్లం శ్రీపాల్ రెడ్డి,జీవన్ రెడ్డి ల సహకారంతో స్కూల్‌లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5000,రెండో స్థానం పొందిన విద్యార్థికి రూ.2500 నగదు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే మా లక్ష్యం. భవిష్యత్తులోనూ ఇదే విధంగా తోడ్పాటు అందిస్తాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ రామరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, రెడ్డి సంఘం నాయకులు లచ్చిరెడ్డి, గ్రామ యువజన సంఘాల నాయకులు ఐల శివరాం, బాబు, రమేష్,రాం కిషన్, బాలయ్య, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి..

- అభివృద్ధి పనులలో భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం..
- పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన..
- మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి శ్రీధర్ బాబు...







**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని మంత్రి కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హక్కులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మందిని పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. , అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ. నరసింహారావు జయంతి సందర్భంగా..

## ఘనమైన నివాళులర్పించినా ఐటీ .మంత్రి శ్రీధర్ బాబు..



**మంథని ( ప్రశ్న న్యూస్)** భారతదేశ రాజకీయ చరిత్రలో మేరు నగధీరుడు తెలంగాణ లో పుట్టి ఢిల్లీ పీఠాన్ని అధిరోహించిన తొలి తెలుగు ప్రధాని ఆర్థిక సంస్కరణలకు అధ్యుడు అపరచానిక్యుడు బహుభాషా కోవిదుడు గొప్ప విద్యావేత్త మన తెలుగు ప్రజలందరికీ పీవీ. ఒక టీవీ.. భారతదేశ ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు అనేక కాయల సంస్థలను పునరుద్ధరించి రూపకల్పన చేసినటువంటి గొప్ప మహనీయుడు. పివి. ప్రపంచంలో భారతదేశానికి నవోదయా విద్యాలయాలకు బాసర త్రిబుల్ ఐటీ ఈయన హయాములోనే రూపుదిద్దుకున్నాయి. పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినటువంటి గొప్పవ్యక్తి .

# లాలాపేట శ్రీ పోచమ్మ దేవాలయానికి కుటుంబ సభ్యుల కష్టాలు

- కుటుంబ సభ్యులలో ఐక్యత లోపించి ఎండోమెంట్ అధికారులకు తలనొప్పిగా మారిన వైనం
- గత సంవత్సరం లాగే అందరూ కలిసి చేసుకోవాలని ఆర్డర్ ఇయ్యాలని సభ్యుల విన్నపాలు
- దేవాదాయ శాఖకు దేవాలయం నుండి లాభం పక్కన పెట్టు తలనొప్పిగా మారిన వైనం
- కుటుంబ సభ్యులతో ఒకరిపై ఒకరు తప్పుడు సమాచారం ఇస్తూ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారు



తార్నాక (ప్రశ్న న్యూస్) లాలాపేటలోని శ్రీ పోచమ్మ దేవాలయం కు ప్రతి బోనాల పండుగకు వంశపార్యంపర్య పూజారులుగా కోటేశ్వరరావు, కుమ్మరి ఆంజనేయులు, శివరాం తో పాటు ఆరుగురు కుటుంబ సభ్యులు చేస్తున్నారని అయితే కుటుంబ సభ్యులలో ఒక వ్యక్తి తప్పుడు సమాచారం ఇచ్చి తన కుటుంబ సభ్యులతో నమోదు చేసుకుని తన అన్నదమ్ములు మరణించినట్లు సమాచారమిచ్చి ఎండోమెంట్ అధికారులను తప్పుడు తోవ పట్టిస్తున్నారని కుమ్మరి ఆంజనేయులు ఆరోపించారు. గతంలో కుటుంబ సభ్యులు అందరూ కలిసి బోనాల పండుగకు ఆలయాన్ని అలంకరించి బోనాలు నిర్వహించే వారిని స్వార్థంతో ఒక వ్యక్తి చేసిన పనికి పూర్తిగా కుటుంబంలోని అన్నదమ్ముల మధ్య చీలికలు ఏర్పడ్డాయని ఈ విషయాన్ని ఎండోమెంట్ అధికారులకు కూడా తప్పుగా చిత్రీకరించి ఎవరు రాకుండా తాను తన కుమారులు చేసుకోవడంతో ఇతర కుటుంబ సభ్యులు ఆలయం వద్దకు రాకుండా కోర్టుకు సైతం తప్పుడు సమాచారం ఇచ్చారని ఎండోమెంట్ అధికారులు స్పందించి ఈ కుటుంబ సభ్యుల వ్యవహారం పై పూర్తిస్థాయి విచారణ చేయించి గత సంవత్సరం వలె అందరూ కలిసి చేసుకునే విధంగా ఆర్డర్ రిలీజ్ చేయాలని కుమ్మరి ఆంజనేయులు కోరారు. వాస్తవానికి లాలాపేటలోని శ్రీ పోచమ్మ దేవాలయం ఎండోమెంట్ పరిధిలోకి ఎందుకు వచ్చిందో అర్థం కాని పరిస్థితి. ఆలయం నుండి ఆర్థికంగా ఏమి లాభం లేకున్నా ఎండోమెంట్ అధికారులకు ఈ ఆలయం లో కుటుంబ సభ్యుల గొడవలతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి.

ప్రతి సంవత్సరం దాదాపు లక్ష ఆపైననే చెక్కు వస్తుంది కానీ ఇప్పటివరకు బండలు కూడా వేయించకపోవడం అభివృద్ధిని చేయకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. ఆలయ అభివృద్ధిని మరిచి కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు తప్పుడు సమాచారం ఇచ్చుకొని ఆలయాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎండోమెంట్ అధికారులు ఈ ఆలయమును ఎండోమెంట్ పరిధిలోకి రాకుండా ట్రిబ్యునల్ ద్వారా వాళ్ల కుటుంబ సభ్యులకే వదిలేస్తే బాగుంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. కొంతమంది ఎండోమెంట్ అధికారులు పూర్తిస్థాయిలో ఈ సమస్యని అర్థం చేసుకోకుండా కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఉమ్మడి కుటుంబంలో అందరికీ పూజ చేసుకునే హక్కు కల్పించాలని స్థానికులు తెలిపారు.

# యాప్రాల్ లో రోటరీ తపాడియా డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం




**కాప్రా (ప్రశ్న న్యూస్)** ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు అందించే లక్ష్యంతో రోటరీ తపాడియా డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ (3150) గవర్నర్ కే. శరత్ చౌదరి పేర్కొన్నారు. శనివారం యాప్రాల్‌లోని శ్రీ రంగనాథస్వామి ఆలయ కమ్యూనిటీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రోటరీ ఫౌండేషన్ గ్లోబల్ గ్రాంట్స్ ప్రాజెక్టులో భాగంగా ఈ 'రోటరీ తపాడియా ఛారిటబుల్ డయాగ్నోస్టిక్' ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యాప్రాల్‌లో ఏర్పాటు చేసింది నాలుగవదన్నారు. దీని ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చామని శరత్ చౌదరి తెలిపారు. ఇక్కడి డయాగ్నోస్టిక్ సర్వీసులను పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటుకు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్‌టౌన్, రోటరీ క్లబ్ ఆఫ్ నస్సా సన్‌షైన్‌తో పాటు రోటరీ క్లబ్స్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంటెనియల్ లు సహకరించినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన డయాగ్నోస్టిక్ సేవలు అందించి, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను మెరుగుపరచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు అమర్‌దీప్ సింగ్, నిధి ఆనంద్, మోస్, డ్యూరన్ హ్యామ్స్, వివేక్ టిబ్రివాలా, బాబాకిషోర్ ముత్తా, వెంకటరాజు, ప్రభాకర్, డా. టపాడియాలతో పాటు పలువురు రోటరీ క్లబ్ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేములవాడలో అక్రమ మట్టి తవ్వకాలపై చెక్

- -టాస్క్‌ఫోర్స్ దాడులు
- - టిప్పర్లు, జేసీబీలు స్వాధీనం
- - ముగ్గురిపై కేసు నమోదు
- - అనుమతులు లేకుండా మట్టి రవాణా, నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- - జిల్లా ఎస్పీ : మహేష్ బి. గితే




**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై వేములవాడ పట్టణ,జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. వేములవాడ అర్బన్ మండల పరిధిలోని కొడుముంజ గ్రామ శివారులో రామప్ప ఆలయం సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మట్టి తవ్వకాలపై విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నటేష్ నేతృత్వంలో పోలీసులు సంయుక్తంగా పనిచేశారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులు ఉత్తమ్ కరుణాకర్,భువనగిరి మహేష్,లంబ ప్రశాంత్ లను అరెస్ట్ చేయగా, 10 టిప్పర్లు, 2 హిటాచి జేసిబిలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. తవ్వకాల్లో ఉపయోగించిన వాహనాలను స్టేషన్‌కు తరలించి, నిబంధనల మేరకు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, "జిల్లాలో ఎక్కడైనా మట్టి తవ్వకాలు, రవాణా, నిల్వ చేయాలంటే సంబంధిత శాఖల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి. అనుమతి లేకుండా తవ్వకం జరిపిన వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అలాగే, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారాన్ని పోలీసులకు అందజేసి సహకరించాలని ప్రజలకు సూచించారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మంత్రగాళ్లు

- మంత్రాలు చేస్తం, మరుగు మందులు ఇస్తాం, ఖతం చేయమన్నా చేస్తాం
- బొట్టు పెట్టాలి తాయత్తు కట్టాలి లక్షలు గుంజాలే
- దోపిడీకి తెగబడ్డ మంత్రగాళ్లు, శివసత్తులు దొంగ బాబాలు





**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)** బొట్టు పెట్టేటోడు, తాయతులు కట్టేటోడు బంగ్లాలు కడుతుండు వారిని ఆశ్రయించిన వాళ్లు ఉన్న ఇల్లు అమ్ముకొని అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తిండికి లేకున్నా, కష్టపడి జీవించడానికి ఉపాధి లేకున్నా, వైద్య సదుపాయం లేకున్నా సామాన్య ప్రజలకు కేటు బాబాల ఆశీర్వాదం మాత్రం కావాలి. బాబాల పాద దూళి కావాలి దానిని నుదుటన పెట్టుకుంటే మొత్తం జీవితమే మారిపోతుందని మూఢనమ్మకం, అందవిశ్వాసం వారిది రాజకీయ నేతలు కూడా బాబాల వెంట ఉండి అండదండలు అందిస్తున్నారు. శివసత్తులు, గురువులు, దొంగ బాబాల పలుకుబడిని, జనంలో అంద విశ్వాసాన్ని మరింత పెంచుతున్నారు. మూడ రాజకీయ నేతలు కూడా వారికి తోడైతే ఇక జనం ఆ వైపు ఎలా వెళ్లకుండా ఉంటారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు మన దేశానికి ఈ దొంగ బాబాలు, మంత్రగాళ్లు శాపంగా తయారయ్యారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో దారుణాలు చోటుచేసుకుంటున్నాయి.

### మంత్రాలు చేస్తం, మరుగు మందులు ఇస్తాం, ఖతం చేయమన్నా చేస్తాం

మంత్రాలు చేస్తం, మరుగు మందులు ఇస్తాం, ఖతం చేయమన్నా చేస్తాం అంటూ ఫోన్లో మాట్లాడిన సంభాషణ బయటకు రావడంతో ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారు. స్మశాన వాటికలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేస్తూ, ఫోన్లో మాట్లాడిన మాటలు వింటే మాత్రం ఒళ్ళు జలదరిస్తుందని ప్రజలంటున్నారు. డబ్బు పిచ్చితో మానవత్వం మర్చిపోయి కొంతమంది మంత్రగాళ్లు, శివసత్తులు కాళ్లు చేతులు పడగొట్టాలంటే ఓ రేటు, ఖతం చేయాలంటే మరో రేటు ఇలా తయారయింది ప్రస్తుత తరుణం. మంత్రాల పేరుతో తనపై జరుగుతున్న కుట్ర కుట్రను ఆలస్యంగా గుర్తించిన బాధితుడు లబోదిబో మంటూ మంచి చేసే గురువులను, శివసత్తులను వెతుక్కుంటున్నారు. చేతబడిన తొలగించడానికి ఒక్కొక్క గురువుది ఒక్కొక్క రేటు 30వెల నుండి లక్షల వరకు ఉంటుంది బాధితుడి భయం పై రేటు డిసైడ్ చేస్తారు కొంతమంది పోలీసులను ఆశ్రయిస్తున్నారు. పక్క రాష్ట్రాలలో మంత్రాలు చేశారన్న అనుమానం కలుగుతే వాళ్లపై కేసులు కూడా పెట్టి జైలుకు పంపుతారు. ఏకమతి, బాణామతి, చిల్లంగి, చేతబడి గ్రహదోషాలు, గాలి దోషాలు అంటూ అందిన కాడికి దండుకుంటున్నారు. కొంతమంది తమ దగ్గరికి వచ్చిన వారికి ఇలా కొన్ని మంత్రాలు చేసి తిరిగి వాళ్లే తీసివేస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో కూడా ఓ మహిళకు మరుగు మందు ఇస్తాం నీ మొగుడు చెప్పినట్టు వింటాడు అని మాట్లాడుకున్న సంభాషణలు బయటకు రావడంతో పోలీసులను ఆశ్రయించారు. మంత్రాల పేరుతో మాయల పేరుతో జరుగుతున్న దోపిడీలను అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. మంత్రగళ్ళ, శివసత్తుల, దొంగ బాబాల ఆగడాలు రోజురోజుకి మితిమీరుతున్నాయి. మంత్రాల మాయల పేరుతో జనాలకు కుచ్చుటోపి పెట్టి కోట్లు సంపాదించడం మాత్రం ఆగడం లేదు.

### బొట్టు పెట్టాలి తాయత్తు కట్టాలి లక్షలు గుంజాలే

వంశపారపర్యంగా తాయితులు కడుతూ, బొట్లు పెడుతూ బ్రతుకుతున్నారు కొందరు. కానీ మరి కొంతమంది దొంగ బాబాల అడుగుజాడల్లో నడుస్తూ, శివశక్తుల వేషాలు వేస్తూ పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్నారు. నిజంగా మంత్రాలు చేసి అమాయకుల ప్రాణాలు తీసిన ఎంతోమంది మంత్రగాళ్లు ఉన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఫిర్యాదులు వెళ్ళు వెత్తడం తో పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తే, రాజకీయ నాయకులను ఆశ్రయిస్తూ మళ్లీ దందాలకు తెర లేపుతున్నారు.

తాత ముత్తాతల నుండి భూత వైద్యం చేస్తున్నామంటూ, శివసతులం అంటూ ఉపాధి పొందుతున్నామంటూ అక్రమ మార్గంలో జనాలను నిలువు దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లయితే ఎంతోమంది సామాన్య ప్రజలను కాపాడిన వారు అవుతారు. మూఢనమ్మకాలపై అంద విశ్వాసాలపై సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పించినట్లయితే దొంగ బాబాలను, మంత్రగాళ్లను, శివసత్తులను ప్రజలు నమ్మకుండా అవుతారు. అనారోగ్యం కలిగితే వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించాలి భూత వైద్యులను సంప్రదిస్తే సర్వం దోచుకుంటారని ప్రజలకు తెలియజేయాలి అప్పుడే సమాజంలో మార్పు మొదలవుతుంది. అమాయకులకు మంత్రాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిని కఠినంగా శిక్షించి జైలుకు పంపిస్తే తప్ప సమాజంలో మార్పు వచ్చేలా లేదు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

## - 16 మంది సైనికుల మృతి



**ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి వెల్లడించారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్టు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ గణాంకాలు చెబుతున్నాయి. తాజా ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతాపరమైన ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.

# ఇల్లీగల్ ఎఫైర్

## పచ్చని సంసారాల్లో అక్రమ సంబంధాల చిచ్చు



- దిగజారుతున్న కుటుంబ విలువలు - వివాహేతర సంబంధాల మోజు
- అక్రమ సంబంధాలతో సొంత వారిని కాటికి పంపుతున్న వైనం

"మాయమవుతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ ఓ సినీగేయ రచయిత పాడిన పాటను ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న వివాహేతర సంబంధాల చిచ్చు.. అనంతరం జరుగుతున్న పరిణామాలకు అన్వయించుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. క్షణకాలం సంతోషం కోసం వెంపర్లాడితే మొత్తం జీవితం నాశనం చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న, జరిగిన ఘటనలు ఇందుకు నిదర్శనం. పచ్చని సంసారాల్లో వివాహేతర సంబంధాలు చిచ్చు రేపుతున్నాయి. దీంతో కన్నవారికి సొంత ఊరికి చెడ్డపేరు తీసుకొచ్చి చివరికి కటకటాల్లోకి చేరి ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. టీవీ సీరియల్లు, ఓటీటీలో వచ్చే అడల్ట్ కంటెంట్ ఆలోచనలను పెడదోవ పట్టిస్తున్నాయని అందుకని బీకేర్ ఫుల్ అంటున్నారు పోలీస్ అధికారులు. తమ సంబంధాలకు అడ్డువస్తే సొంతవారైన కనికరం లేకుండా వివాహేతర సంబంధాల మోజులో పడి క్షణికానందం కోసం పరితపించి సొంత మనుషులను సైతం కనికరం లేకుండా కడతేర్చుతున్నారు. తమకు కావాల్సింది దక్కితే సరిపోతుంది అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. సొంత మనుషులైన ఇతరులైన మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరించి తమ సంబంధాలకు అడ్డువస్తే అడ్డు తొలగించుకుంటు చేసిన పాపం పండి కటకటాల పాలవుతున్నారు. ఫలితంగా ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంటుంది. ఇక ఆయా ఘటనలో కుటుంబ పెద్ద మరణించిన జైలుకెళ్లిన ఆ కుటుంబం మాత్రం పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డు పాలవుతుంది. క్షణీకానందం కోసం వెంపర్లాడేవారు ఒక్కక్షణం ఆలోచించుకోవాలి. వివాహేతర సంబంధాల జోలికి వెళ్లకుండా తమను తాము నియంత్రించుకోవాలి. జాగ్రత్త పడితే తమను నమ్మిన కుటుంబాలు అండగా ఉండి వారి జీవితాల్లో ఆనందం పంచవచ్చు. కుటుంబ సభ్యుల ఆనందమే నా ఆనందం అని అనుకుంటే ఆ కుటుంబం నిత్యం సంతోషంతో నిండి ఉంటుంది"



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మాయమవుతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ ఓ సినీగేయ రచయిత పాడిన పాటను ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న వివాహేతర సంబంధాల చిచ్చు అనంతరం జరుగుతున్న పరిణామాలకు అన్వయించుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. క్షణకాలం సంతోషం కోసం వెంపర్లాడితే మొత్తం జీవితమే నాశనం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఘటనలు ఇందుకు నిదర్శనం. పచ్చని సంసారాల్లో వివాహేతర సంబంధాలు చిచ్చు రేపుతున్నాయి. దీంతో కన్నవారికి సొంత ఊరికి చెడ్డపేరు తీసుకొచ్చి చివరికి కటకటాల్లోకి చేరి ఊచలు లెక్క పెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. ప్రియుడి మోజులో పడి తమ సంతోషానికి అడ్డు వస్తున్నాడని కన్న తల్లిని కడతీర్చడానికి ఒడిగట్టిన ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. ఇలాంటి ఘటనలు జిల్లాలో కొన్ని ఉన్నాయి. టీవీ సీరియల్ లు, ఓటీటీలో వచ్చే అడల్ట్ కంటెంట్ ఆలోచనలను పెడదోవ పట్టిస్తున్నాయని అందుకని బి కేర్ ఫుల్ అంటున్నారు పోలీస్ అధికారులు. తమ సంబంధాలకు అడ్డువస్తే సొంతవారైన కనికరం లేకుండా వివాహేతర సంబంధాల మోజులో పడి క్షణికానందం కోసం పరితపించి సొంత మనుషులను రక్తం పంచుకొని పుట్టిన బిడ్డలను సైతం కనికరం లేకుండా కడతేర్చుతున్నారు. తమకు కావాల్సింది దక్కితే సరిపోతుంది అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు సొంత మనుషులైన ఇతరులైన మాకేం పట్టదు అన్నట్లు వ్యవహరించి తమ సంబంధాలకు అడ్డువస్తే అడ్డు తొలగించుకుంటున్నారు. చేసిన పాపం పండి కటకటాల పాలవుతున్నారు. ఫలితంగా ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంటుంది ఇక ఆయా ఘటనలో కుటుంబ పెద్ద మరణించిన జైలుకెళ్లిన ఆ కుటుంబం మాత్రం పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డు పాలవుతుంది. క్షణీ కానందం కోసం వెంపర్లాడేవారు ఒక్కక్షణం ఆలోచించుకోవాలి వివాహేతర సంబంధాల జోలికి వెళ్లకుండా తమను తాము నియంత్రించుకోవాలి. జాగ్రత్త పడితే తమను నమ్మిన కుటుంబాలు అండగా ఉండి వారి జీవితాల్లో ఆనందం పంచవచ్చు. చక్కని భవిష్యత్తు ఇచ్చి వారికి జీవితాంతం అండగా ఉండే అవకాశం ఉంటుంది.

### పచ్చని కాపురాల్లో అక్రమ సంబంధాల చిచ్చు...

భారతదేశం అంటేనె ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కుటుంబ విలువలకు పెట్టింది పేరు విదేశీయులు సైతం మన దేశానికి వెలువనిచ్చే అంశంలో కుటుంబ వ్యవస్థకే మొదటి ప్రాధాన్యం దక్కుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి దేశంలో మారుతున్న ప్రపంచీకరణ సోషల్ మీడియా ఎఫెక్ట్ అరచేతిలో ఇమిడి పోయే ఫోన్లు, అంతరాయం లేకుండా వచ్చే ఇంటర్నెట్ కారణంగా విలువలు సమాధి చేయబడుతున్నాయి. ఇంటర్నెట్లో వచ్చే వాటిని చూడటం వాటి కోసం వెంపర్లాడటం క్షనికానందం కోసం అక్రమ సంబంధాలు పెట్టుకోవడం అవి బయటపడ్డ నాడు భార్యాభర్తల నడుమ గొడవలు మోసం చేస్తున్నారని ప్రతీకారాలు కుట్ర చేయడం చివరకు కడ తేర్చే వరకు వెళ్లడం వంటి ఘటనలు వెంటవెంటనే జరిగిపోతున్నాయి. ఈ క్రమంలో తమను నమ్మిన కుటుంబాలు ఏమైపోతాయని ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు. దీంతో కుటుంబ పెద్ద అర్ధాంతరంగా కన్నుమూసిన, కటకటాల పాలైన తమను నమ్మిన కుటుంబం అంతా రోడ్డు పాలవుతుంది. ఫలితంగా కుటుంబం ఎన్నో ఏళ్ళు ఆర్థిక ఒడిదుడుకులకు గురయ్యే ప్రమాదం ఉంది. దీని కారణంగా కుటుంబంలో చిన్నారులు ఉంటే వారి చదువు భవిష్యత్తుపై ఎంతో ప్రభావం చూపుతుంది. పిల్లలు అనాధలుగా మారుతున్నారు.

### దిగజారుస్తున్న కుటుంబ విలువలు..

కొన్ని సందర్భాల్లో కుటుంబ పెద్దను కట్టుకున్న భార్య, భర్తను అంత మోదించిన ఘటనలు ప్రస్తుతం రాష్ట్రంలో చాలా చోటు చేసుకున్నాయి. ఇలాంటి ఘటనల్లో ఆ కుటుంబంలో ఉన్న చిన్నారులు అనాధలవుతారని ఆలోచన వారికి లేదు. జీవితాంతం కుటుంబంతో సాఫీగా సాగి భార్యాపిల్లలు, తల్లిదండ్రులు, బంధువులు ఇలా అందరితో కలిసి మీరు తీసుకున్న కొత్త జీవితం నిర్ణయంతో జీవించి పంచుకునే ఆనందం వెలకట్టలేనిది. కుటుంబ వ్యవస్థకు సగటు మంచి ప్రాధాన్యమిచ్చి దానికి కట్టుబడి జీవించిన నాడే ఇలాంటి దారుణాలు క్రమేపి తగ్గుముఖం పడతాయి. మన దేశ ఔన్నత్యం మరింత ఇనుమడింపే చేసి కుటుంబ పాలనపై ఉన్న నమ్మకాన్ని నిలబెడుతుంది. ఇలా జరిగిన ప్రతి సంఘటన వెనుక అక్రమ సంబంధాలే ఎక్కువగా ఉన్నాయి. అయితే కుటుంబ విలువలు దిగజారిపోతూ వివాహేతర సంబంధాల మోజులో పడి పచ్చని సంసారాలు అక్రమ సంబంధాలతో సొంత వారిని కాటికి పంపుతున్న వైనం సమాజంలో అందరినీ కలిసి వేస్తుంది. ఇప్పటికైనా భార్యాభర్తలు ప్రేమికులు వారి భవిష్యత్తును, కుటుంబంను దృష్టిలో పెట్టుకుని అక్రమ సంబంధాలకు స్వస్తి పలికి మన కుటుంబ సభ్యులతో హాయిగా జీవించాలని కోరుకుందాం.

# బంగ్లాకు షాకిచ్చిన మోడీ..

## అనేక వస్తువులపై దిగుమతి ఆంక్షలు

## బంగ్లా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం



న్యూఢిల్లీ ప్రశ్నన్యూస్: బంగ్లాదేశ్‌లోని మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వం భారత వ్యతిరేక వైఖరిని అవలంబించడం.. అక్కడ మైనారిటీలుగా ఉన్న హిందువులపై దాడులను పట్టించుకోకపోవడంపై బంగ్లాపై మోడీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. మైనారిటీలపై దాడుల గురించి భారత్ ఎన్నిసార్లు బంగ్లాదేశ్‌కు చెప్పినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలేలా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బంగ్లాదేశ్ నుంచి దుస్తులు, జనపనార దిగుమతులపై భారత్ ఆంక్షలు విధించింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనపనార, టెక్స్‌టైల్ ఉత్పత్తుల దిగుమతులను తగ్గిస్తూ.. కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శుక్రవారం జారీ చేసిన నోటిఫికేషన్‌లో ముంబైలోని నవా షెవా పోర్ట్ తప్ప.. బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనపనారను ఏ భూ మార్గం లేదా సముద్ర మార్గాల ద్వారా భారత్‌లోకి అనుమతించబోమని పేర్కొంది. బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే జనపనారపై సుంకాలు లేకపోవడంతో గత కొంత కాలంగా దేశంలోని జనపనార పరిశ్రమ తీవ్ర నష్టాలను చవిచూస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశంలో జనపనార పరిశ్రమతో పాటు రైతులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# విషం పెట్టి చంపేశారు

## 5 పులుల మృతి కేసులో షాకింగ్ విషయాలు




కర్ణాటక ప్రశ్నన్యూస్: కర్ణాటకలోని చామరాజనగర జిల్లా వన్యధామం పరిధిలో 5 పులులు చనిపోయిన సంఘటన సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. మాదురాజు అనే వ్యక్తి వాటికి విషం పెట్టి చంపినట్టు తేలింది. పాయిజన్ కారణంగా తల్లితో పాటు నాలుగు చిన్న పులి పిల్లలు మరణించాయి. తాను ఎంతో ప్రేమగా పెంచుకున్న ఆవును చంపిందనే కారణంతోనే మాదురాజు.. ఈ దారుణం చేశాడని అధికారులు గుర్తించారు. చనిపోయిన ఆవు కళేబరంపై విషయం చల్లి.. దాన్ని అడవిలో పడేసి.. ఆ పులులు తినేలా చేశాడని చెప్పారు. ఈ కేసులో మాదురాజుతో పాటు అతడికి సపోర్ట్ చేసిన మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాదురాజు పెంచుకున్న ఆవు పేరు కెంచి. దాన్ని పులి వేటాడి చంపేసింది. దీంతో అతడు పగ పెంచుకున్నాడు. ఎలాగైనా టైగర్ ను హతం చేయాలని డిసైడ్ అయ్యాడు. మరో ఇద్దరితో కలిసి ప్లాన్ వేసి.. చివరకు ఐదు పులుల్ని చంపేశాడు. ప్రస్తుతం మాదురాజుతో పాటు మరో ఇద్దరు పోలీస్ కస్టడీలో ఉన్నారు. వాళ్లను విచారణ కోసం హనూరు తాలూకాలోని అరణ్య భవన్ కు తరలించారు. పులుల మృతి ఘటనపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. పూర్తి నివేదిక అందిన తర్వాత.. నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588